సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

టిడ్కో గృహాల పురోగతిపై టిడ్కో, మెప్మా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

- వివరాలు సమర్పించాలని అధికారులకు ఆదేశం

కాకినాడ, జూలై 10, 2024. జిల్లాలో టిడ్కో గృహాల లబ్ధిదారులకు బ్యాంకులవారీగా మంజూరు చేసిన రుణాలు, రికవరీలకు సంబంధించిన వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. టిడ్కో గృహాల పురోగతిపై టిడ్కో, మెప్మా అధికారులతో సమీక్షించారు. జిల్లాలో మంజురైన టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్, లబ్ధిదారులకు అప్పగించిన గృహాలు, బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు మంజురు చేసిన రుణాలు, వాటి రికవరీల వివరాలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 7,288 టిడ్కో గృహాలకుగాను 6384 గృహాలు నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందిలో 3,386 గృహాలు రిజిస్ట్రేషన్, తనఖా ప్రక్రియను పూర్తి చేసి ఆయా మున్సిపాలిటీ లబ్ధిదారులకు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రధానంగా జిల్లాలో టిడ్కో గృహాల లబ్ధిదారులకు బ్యాంకుల వారిగా మంజూరు చేసిన రుణాలు, రీకవరీలకు సంబంధించిన వివరాలు సేకరించి నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో టిడ్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు, ఈఈ రీటా, మెప్మా పీడీ బి.ప్రియంవద, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ విలేజ్‌లో అరాచకం



బరితెగించిన గరికిపాటి డవలపర్స్

- ఫాంల్యాండ్ ముసుగులో అక్రమ దందా..
- తోటల పేరు చెప్పి సింగిల్ బెడ్‌రూమ్ కాటేజీలు నిర్మాణం
- రుడా అనుమతులు లేకుండా 40 యకరాల్లో నాన్ లేఅవుట్ వెంచర్
- తూర్పు జిల్లాలో గరికిపాటి డవలపర్స్ లీలలు..
- కోట్లు కొల్లగొడుతున్న రియల్ అక్రమార్కులు
- ప్రభుత్వాధికారుల అండదండలతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- 10 శాతం సామాజిక స్థలం నాలుగు యకరాలకు మంగళం
- రియల్ మురాకు అధికారులు, ప్రజాప్రతినిధుల అండ
- అక్రమ ప్లాట్లకు అప్రోచ్ పుంత రోడ్డుకు తారురోడ్లు వేసారు...
- కొన్ని యకరాలకే భూమార్పిడి..
- వెంచర్ మొత్తం ప్రహారీ గోడ, రోడ్లు, డ్రెయ్నులు, తారురోడ్డుల నిర్మాణం

తూర్పుగోదావరి జిల్లా అక్రమ వెంచర్ దారులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది..సొంత ఇంటి సొంత ఇల్లు కట్టుకోవాలనుకోనే వారికి..ఫామ్ హౌస్‌లకు అనుకూలంగా నేషనల్ హైవేకి దగ్గరగా ఉండడంతో గరికిపాటి వారి గ్రీన్ విలేజ్‌లో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి..ప్రధానంగా గరికిపాటి డవలపర్స్ అరాచకం అంతా ఇంతా కాదు...రుడా అనుమతులు లేకుండా సుమారు నలభ్మై యకరాల్లో ఫాంల్యాండ్ పేరుతో వ్యవసాయ భూముల్లో చుట్టూ ప్రహారీ నిర్మించి, ఒక్కొక్క ప్లాటు 1000 గజాలుగా విడదీసి అందులో సింగిల్, డబల్‌బెడ్ రూమ్ విల్లాలు,అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు,బోర్లు, నిర్మిస్తున్నారు. 15 యకరాలకు మాత్రమే భూమార్పిడి చేసి 40ఎకరాల్లో యధేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. రుడా అనుమతులు లేకుండా 40 యకరాల వ్యవసాయ భూమిలో తారు రోడ్డులు, డ్రెయ్నులు నిర్మించేశారు. ఫిర్యాదుదారులు వెల్లువెట్టడంతో సూర్య బృందం క్షేత్రస్థాయి లో పరిశీలన చేయడంతో గరికిపాటి డవలపర్స్ అసలు రంగు



వెలుగులోకి వచ్చింది.అరాచకమే కేంద్రంగా చేసుకొని గరికిపాటి డవలపర్స్ బరితెగించి రెచ్చిపోతున్నారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన 10% సామాజిక స్థలాన్ని ,లక్షల్లో ఫీజులను ఎగ్గొట్టారు. అమాయకులకు అక్రమ ప్లాట్లను అంటగడుతున్నారు.గరికిపాటి వారి గ్రీన్ విలేజ్ అరాచకంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :

- మిగతా 2 లో..

ఇదేమి సంస్కృతి..?

- పోస్టింగ్‌ల కోసం సాటి అధికారులపై ఆరోపణలు
- ఆకాశరామన్న ఉత్తరాలు
- దేవుడి పరువు రోడ్డుపాలు

కాకినాడ, మేజర్‌న్యూస్ ప్రతినిధి : దేవాదాయశాఖలో పనిచేయడం సాక్షాత్తు దేవునికి సేవ చేయడమే. ఈ అదృష్టం ఎందరికో గాని లభించదు. కానీ ఇందులో పని చేస్తున్న కొందరు తమ స్వార్థం కోసం దేవుడిని రోడ్డున పడేస్తున్నారు. సాటి అధికారులపై ఆకాశరామన్న ఉత్తరాల పేరిట ఫిర్యాదులు పెడుతున్నారు. ఇలాంటి కుహనాసంస్కారం మరే ఇతర శాఖలలో కనపడదని ఆలయాలలో పనిచేసే పండితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారింది. గత ప్రభుత్వంతో అంటగాగినవారిని పక్కకు తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదేవిధంగా గత ప్రభుత్వంలో ఇరుకున పడ్డవారిని వెలుగులోకి తెచ్చే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు.రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నీతి నిజాయితీగల ప్రజాప్రతినిధి. రాజకీయాలలో ఆయనను అందరూ పెద్దాయనగా పిలుస్తారు. అలాంటి ఆనం నిర్వహిస్తున్న శాఖలో గత కొంతకాలంగా ఆకాశరామన్న ఉత్తరాలు పెరిగిపోయాయి. అన్నవరం దేవస్థానం కార్యనిర్వహణా ధికారిగా పనిచేస్తున్న రామచంద్ర మోహన్‌ను వైసిపి ప్రభుత్వం వచ్చి రాగానే సస్పెండ్ చేసింది. ఆయనపై పలు రకాల కమిటీలు వేసింది. అప్పటి సీఎం చంద్రబాబుకు సింహాచలం దేవస్థానం భూములు కట్టబెట్టారని ఆరోపిస్తూ సస్పెండ్ చేసింది. తర్వాత ఆయన లాబీయింగ్ చేసుకున్నారు. కొంతకాలం ప్రధాన కార్యాలయంలో అదనపు కమిష నర్‌గా నియమించింది. తర్వాత జాయింట్ కమిషనర్ కేడర్‌కు తగ్గించి అన్నవరంలో నియమించింది. ఇప్పుడు ఆయన టిడిపి హయంలో మరో వెలుగు వెలగనున్నారు. ఆయనను ప్రధాన కార్యాలయానికి తీసుకెళ్లి కమిషనర్‌గా చేసే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీంతో అన్నవరం దేవస్థానానికి వచ్చేందుకు గతంలో ఇక్కడ ఈవోగా పనిచేసిన చంద్రశేఖర ఆజాద్ పావులు కదుపుతున్నారు. వాస్తవానికి ఆజాద్ వైసీపీకి చెందిన అధికారి అన్న పేరు ఉంది. ఆయనపై గతంలో ఏసీబీ దాడులు జరిగాయి. ఆదాయానికి మించి ఆస్తులు దొరికాయి. వైసిపి ప్రభుత్వం రాగానే ఆయన చంద్రబాబుకు వ్యతిరేకంగా నేరుగా ప్రెస్ మీట్ పెట్టారు. జగన్ ఉద్యోగులకు ఆత్మబంధువు, చంద్రబాబు తన మాట విననివారిపై ఏసీబీ కేసులు పెట్టారంటూ ఆరోపించారు. ఏసీబీ ఆదేశాల ప్రకారం ఆయనకు కీలక పోస్టులు ఇవ్వకూడదు. కానీ జగన్‌కు అనుచరునిగా పేరు పడటంతో ఆయనకు ప్రధాన కార్యాలయంలో జాయింట్ కమిషనర్ గా కీలక బాధ్యతలు అప్పగించారు. అన్నవరం ఇఓగా నియమించారు. తిరిగి ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు. తిరిగి అన్నవరం వచ్చేందుకు ఆయన కొంతమంది ద్వారా ఇప్పుడు లాబీయింగ్ మొదలు పెట్టారని దేవాదాయశాఖ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబును ప్రెస్ మీట్ పెట్టి తిట్టడంతో పాటు వైసిపి నాయకులను వెంటేసుకు తిరిగిన ఆ అధికారిని ఇప్పుడు అన్నవరం ఎలా తీసుకొస్తారని జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయశాఖలో నీతి నిజాయితీ గల అధికారిగా జాయింట్ కమిషనర్ భ్రమరాంబకు పేరు ఉంది. ఆమె ముక్కుసూటిగా వ్యవహరిస్తారు. ఒత్తిళ్లకు లొంగరు. అయితే ఆమె ఇచ్చే నివేదికల వల్ల తమ ఉద్యోగాలు కోల్పోయాయని భావించిన కొందరు అవినీతి ఈవోలు ఆమెపై తప్పుడు ఆరోపణలు

ప్రారంభించారు. బిక్కవోలు, రామచంద్రపురం తదితర ప్రాంతాలలో పనిచేసి సస్పెండ్ అయిన ఓఈఓ కూడా ఆమెకు వ్యతిరేకంగా ఫిర్యాదులు పెట్టినట్లు సమాచారం. భ్రమరాంబ జాయింట్ కమిషనర్ హోదాలో విజయవాడ కనకదుర్గ ఆలయ ఈవోగా ఉన్నప్పుడు అప్పటి వైసిపి నియమించిన ట్రస్టు బోర్డు ఆమెను ఇబ్బంది పెట్టింది.

అలాగే కాకినాడ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న మేడేపల్లి విజయరాజుకు ఈ శాఖపై మంచి పట్టు ఉంది. చట్టాలను క్షుణ్ణంగా అవగాహనబట్టారు. దేవాదాయ శాఖకు సంబంధించి హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసులు ఉన్నప్పుడు లీగల్ అడ్వైజర్లతో పాటు విజయరాజును కూడా పంపిస్తారు. ఆయనకు అంత అవగాహన ఉంది. ఆయనకు శ్రీశైలంఈవోగాపోస్టింగ్ఇస్తారని ప్రచారం జరుగుతుండడంతో ఆయన అవినీతిపరుడంటూ మళ్లీ ఆయనపై ఆకాదరామన్న ఫిర్యాదులు మొదలయ్యాయి. గతంలో రాజమండ్రి, అమలాపురంలో పనిచేసిన ఓ అసిస్టెంట్ కమిషనర్ ఇప్పుడు ఆయనపై ఆరోపణలు చేయిస్తున్నట్లు పలువురు ఈవోలు చెబుతున్నారు.చివరికి దేవాదాయ కమిషనర్‌ను కూడా వదలలేదు. వాస్తవానికి కమిషనర్ రాము సత్యనారాయణ గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తాసిల్దార్, ఆర్డీవో, జడ్పీ సీఈవో, జాయింట్ కలెక్టర్, అన్నవరం ఇంచార్జి ఈఓగా పనిచేసారు. ఆయనకు వైసిపిలో మంచి పట్టు ఉంది. దీంతో ఆయనను కమిషనర్‌గా నియమించారు. కమిషనర్ సత్యనారాయణ తమ వాడు అని వైసిపి ఎమ్మెల్యేలు చెప్పుకునేవారు. అందుకోసమే సిజిఎఫ్ గ్రాంట్ ఆయన పెద్దఎత్తున మంజూరు చేశారు. ఈ గ్రాంట్ కేవలం ఆలయాల నిర్మాణం, జీర్ణోద్దారణకు మాత్రమే ఇవ్వాలి. అది కూడా దేవాదాయ శాఖకు చెందిన ఆలయాలకు మాత్రమే ఇవ్వాల్సిన సిజిఎఫ్ గ్రాంట్‌ను ఆ శాఖ కార్యాలయాల నిర్మాణానికి, అదేవిధంగా ప్రైవేట్ ఆలయాలకు మంజూరు చేయించుకున్నారని కొందరు వైసిపి నాయకులు చెబుతారు. ఇది నిబంధనలకు విరుద్ధం. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధం. సిజిఎఫ్ నిధులు మంజూరు కావాలంటే సంబంధిత దేవాదాయ శాఖ ఆలయం 33% చెల్లించాలి. మిగిలినది సిజిఎఫ్ నుంచి ఇస్తారు. కాని కొన్నిచోట్ల అసిస్టెంట్ కమిషనర్, మరికొన్ని చోట్ల డిప్యూటీ కమిషన్ కార్యాలయ నిర్మాణాలకు, అదేవిధంగా నయా పైసా చెల్లించకుండా ప్రైవేట్ ఆలయాలకు కోట్ల రూపాయల నిధులు ఇచ్చేసారు. దీంతో ఆయన వైసీపీతో అంటగాగు తున్నారు అన్న ప్రచారం మొదలైంది. అందరికీ పదోన్నతులు ఇచ్చి తమకు పదోన్నతులు ఇవ్వలేదన్న భావనతో కొందరు ఆయనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అన్న విమర్శలు కూడా ఉన్నాయి.

దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన కరికల వలవెన్ పూర్తిగా నిధులు పక్కదారి పట్టించారన్న ఆరోపణలు ఉండడంతోపాటు ఆయన వైసీపీ కోటరీలో ఉన్నారన్న పేరు ఉంది. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయనను అక్కడ నుంచి తప్పించారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ సెక్రటరీగా కమిషనర్ సత్యనారాయణను నియమించారు.ఇలాంటి నేపథ్యంలో సత్యనారాయణను ప్రిన్సిపల్ సెక్రటరీగా కొనసాగిస్తూ కమిషనర్‌గా రామచంద్ర మోహన్‌ను నియమిస్తారు అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇక పూర్తిగా వైసిపికి చెంది రామతీర్థంలో వంశపారంపర్య ధర్మకర్త, మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజును తీవ్ర ఇబ్బందులు పెట్టి ఆయన రామతీర్థంలో అడుగు పెట్టకుండా చేసిన డిప్యూటీ కమిషనర్ కు వైసీపీలో పెద్దపీట వేశారు. ఆయనను అక్కడ నుంచి బదిలీ చేసి ఆయన కోరుకున్న వాడపల్లి దేవస్థానం డిప్యూటీ కమిషనర్‌గా నియమించారు. అప్పట్లో మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణ అండదండలతోనే ఆయన వాడపల్లి పోస్టింగ్ తెచ్చుకున్నారు అన్న ప్రచారం ఉంది. ఇపుడు ఆయనను బదిలీ చేసే అవకాశాలు ఉన్నాయని టిడిపి వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా గతంలో అమలాపురం, రాజమం డ్రిలలో, అదే విధంగా జిల్లాలో పలు పెద్ద దేవాలయాలలో ఈవోగా పనిచేసి అసిస్టెంట్ కమిషనర్ నుంచి డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతి పొందిన అధికారి కాకినాడ డిప్యూటీ కమిషనర్‌గా వచ్చేందుకు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు ప్రారంభించారు. ఆ అధికారి పదోన్నతిపై కూడా వివాదాలు ఉన్నాయి. ఆయన జూనియర్ అయినప్పటికీ వైసీపీతో ఉన్న పరిచయాలతో డిప్యూటీ కమిషనర్ పదోన్నతి తెచ్చుకున్నారని కొంతమంద అసిస్టెంట్ కమిషనర్లు పోరాటమే చేస్తున్నారు. అదేవిధంగా గతంలో పెద్దాపురంలో పనిచేసి సస్పెండ్ అవడంతోపాటు తలుపులమ్మ లోవలో ఈఓ గా పనిచేసి ప్రతినిత్యం వివాదాలతో మీడియాలో ఉండి ఇపుడు డిసి గా ఉన్న ఓ అధికారి తలుపులమ్మ లోవ ఈఓ గా వచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. గతంలో వైసీపీతో అంటకాగి, ముఖ్యంగా అప్పటి దేవదాయ శాఖ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాస్, కొట్టు సత్యనారాయణ అనుచరులుగా ముద్రపడి ఇప్పుడు అన్నవరం, వాడపల్లి తలుపులమ్మ లోవ, కాకినాడ డిసి పోస్టుల కోసం పైరవీలు ప్రారంభించడంపై దేవాదాయశాఖ అధికారులే కాదు టిడిపి వర్గాలు కూడా మండిపడుతున్నాయి. నీతి నిజాయితీగల మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఉన్న కమిషనర్ సత్యనారాయణలకు ఎలాంటి పోస్టింగ్‌లు ఇస్తారు అన్నది చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఆకాశరామన్న ఉత్తరాలతో తరచూ ఒకరిపై మరొకరు వార్తలు రాయించుకుంటున్న అధికారులను గుర్తించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా ఆలయాలలో పనిచేసే అర్చకులు, వేద పండితులు కోరుతున్నారు. వారి స్వార్థం వల్ల ఆలయం పరువు పోతోంది. ఆలయాలలోకి వచ్చేందుకు భక్తులు భయపడే విధంగా ఆరోపణలు చేసుకుంటున్నారని వారు మండిపడుతున్నారు.

సాగునీరు సవ్యంగా పారెలా

రైతులకు భరోసా నివ్వండి

- కలెక్టర్ మహేష్ కుమార్

అమలాపురం,మేజర్‌న్యూస్ : పంట కాలువలు, డ్రైనేజీలలో పూడికతీతపనులుచేపట్టి సాగు నీరు, ముంపు నీరు సవ్యంగా పారేలా రైతులకు భరోసాగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఉపాధి హామీ పథకం అమలు తీరుపై అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ ఎన్.ఎస్.జి.ఎస్ .పథకం పారదర్శకంగా జవాబుదారీతనంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సామాజిక తనిఖీ ప్రక్రియల ద్వారా విజయవంతంగాకొనసాగించాలన్నారు. సగటున ప్రతి కుటుంబానికి వంద రోజులు పనిదినాలు కల్పనకై పాటుపడాలన్నారు. అదేవిధంగా సరాసరి వేతనాలు రూ.300 పొందే విధంగా సిబ్బంది చర్యలు చేపట్టాల న్నారు. పాఠశాలల ప్రాంగణాలు, మొక్కలు నాటి మూడు సంవత్సరాలపాటు పెంపకం నిర్వహణ చేపట్టాలని అలాగే ఎవెన్యూ ప్లాంటేషను కూడా చేపట్టి పర్యావరణ పరిరక్షణ జీవ వైవిధ్యానికి తోడ్పాటు నందిం చాలన్నారు. కొబ్బరితోటల్లో అంతర్ పంటలు సాగుకు ఉపాధి హామీ అనుసంధానంతో ఎక్కువగా పనులు చేపట్టాలన్నారు. నిరుపేద కూలీల జీవితాలకు ఆర్థిక భరోసాతోపాటు వలసలు నివారణ పర్యావరణ పరిరక్షణ, ఉద్యాన సాగు పనులకు ఉపాధి వేతనాలు పొందడం వంటి ఉభయతారకమైన ప్రయోజనాలే లక్ష్యంగా అమలు కాబడుతుందన్నారు. అదేవిధంగా 60 శాతం కూలి వేతనాలు 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్‌తో గ్రామాలలో సీసీ బరియల్ గ్రౌండ్, ప్రహరీ గోడలు వంటి వసతులు కల్పించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో నలుగురికి అవసరమైన ఊరి ఉమ్మడి పనులు చేపట్టడం ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. శారీరక శ్రమతో కూడుకొని అంతగా నైపుణ్యం అవసరం లేని పనులను కర్పించడం మహాత్మ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్దేశ్యమన్నారు. అన్ని పారామీటర్లలో జిల్లాను ముందంజలో నిలిపి అన్ని విధాలుగా గ్రామీణ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలన్నారు. కన్వర్జెన్సీ మోడ్‌లో కూడా పనులు చేపడుతూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. వేతన జీవుల సంక్షేమానికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వర్తింపజేసి వారికి భరోసాగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబు,హెచ్ఆర్ త్రినాథ్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోనసీమ రైల్వేప్రోజెక్ట్ త్వరితగతిన పూర్తవుతుంది

- ఎంపి హరిష్ మాధుర్

అమలాపురం,మేజర్‌న్యూస్ : పార్లమెంటు సభ్యులు హరిష్ మాధుర్‌ను క్యాంప్‌ఆఫీస్‌లోకోనసీమజేఏసీ కార్యవర్గం మర్యాద పూర్వకంగా కలిసి అభినందించింది.ఈ సందర్భంగా ఆయిన మాట్లాడుతూ తన తండ్రి ఆశయం మేరకు కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ పూర్తిచేయించడమే తన లక్ష్యం అని అన్నారు. ప్రస్తుతం జరుగుచున్న రైల్వేబ్రిడ్జిల నిర్మాణపు పనులు మరింత వేగవంతంగా జరుగడానికి కృషి చేస్తానని తెలిపారు. భూసేకరణ నత్తనడకన జరుగుచున్న కారణంగా ప్రాజెక్ట్ నిర్మాణపు పనులు ముందుకు సాగడం లేదనే అంశాన్ని ఆయిన దృష్టికి జేఏసీ కార్యవర్గ తీసుకెళ్ళింది. ఆయిన సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడుతాను అని హామీ ఇచ్చారు. జేఏసీ కన్వీనర్ బండారు రామమోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో కో-కన్వీనర్లు ఇళ్ల భక్తవత్సలం, మంత్రప్రగడ వేణుగోపాల్, సభ్యులు డా. మధుర నరసింహమూర్తి,డా.రాయుడు శ్రీరామమూర్తి, అన్యము రాంబాబు, రంకిరెడ్డి కాశీ, ఎస్.సొమ్సన్, నంద్యాల నాయుడు, పమ్మి నాగేశ్వరావు, టి.సుందర రామయ్య, మాచిరాజు నాగేశ్వరావు, ముత్యాల శరత్‌బాబు,బాదం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాల కోసం శ్రమించాలి

- డిఇఓ పి.రమేష్

పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : పదవ తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాల కోసం శ్రమించాలని, కాకినాడ జిల్లా విద్యాశాఖా ధికారి పిల్లి రమేష్ పేర్కొన్నారు. బుధవారం పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో జిల్లా ప్రజాపరిషత్ఉన్నతపాఠశాలను ఆయన సందర్శించారు. దీనిలో భాగంగా డిఇఓ పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల యొక్క కనీస అభ్యాసన స్థాయిలను పరీక్షించారు. ఉపాధ్యాయులతో సమావేశమై అందరూ సమైఖ్యంగా విద్యాభివృద్ధికి తొడ్పాడాలని పేర్కొన్నారు. నూతనంగా మంజూరు కాబడిన హైస్కూల్‌ను వినియోగిం చుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రటరీ వెంకట్రావు, మండల విద్యాశాఖాధికారి ప్రభాకరశర్మ, ప్రధానోపాధ్యాయులు మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : మాచవరం సెంటర్లో ప్రధాన రహదారిపై బుధవారం తెల్లవారుజామున భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో ప్రయాణికులకు విద్యార్థులకు రాకపోకలకు అంతరాయం కలిగింది. పి.గన్నవరం అమలాపురం ప్రధాన రహదారికా వడంతో వాహనాలు నిలిచిపోయాయి. భారీ వృక్షం పక్కనే ఉన్న విద్యుత్ వైర్లపై పడడంతో విద్యుత్ స్తంభం వైర్లు ధ్వంసం మయ్యాయి. విద్యుత్ సిబ్బంది పనులను పునరుద్ధరించారు. అలాగే రహదారిపై ఉన్న భారీ వృక్షాన్ని అధికారులు తొలగించారు.

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష సిబ్బంది ప్లకార్డులతో నిరసన

అంబాజీపేట, మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ ద్వారా విద్యా శాఖలో తాత్కాలిక ఉద్యోగులుగా గత 12 సంవత్సరాలుగా మండలపరిధిలో పంతొమ్మిది మంది సమగ్రశిక్ష ఉద్యోగులు పనిచేస్తున్నామని అంబాజీపేట విద్యాశాఖ కార్యాలయం వద్ద భోజన విరామసమయంలో సమగ్ర శిక్ష సిబ్బంది ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వంలో 23 రోజులు సమ్మె నిర్వహించడం జరిగింది.

దీనికి కారణంగా గత ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, మినిమం టైం స్కేలు అమలు చేస్తామని, హెల్త్ కార్డ్స్ ఇప్పిస్తామని హామీ ఇచ్చి నా నేటికి ఆ హామీలు నెరవేరలేదని అన్నారు. మాకు గత రెండు నెలలుగా జీతాలు లేక మా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నా మన్నారు. ప్రభుత్వం పెండింగ్ జీతాలతోపాట సమ్మె కాలం జీతాలు కుడా ఇవ్వాలని, మా సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేసారు.

ఆగస్టు 15 నాటికి మోరంపూడి ఫ్లైఓవర్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నాం

– రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నిరంతరం రద్దీ ప్రదేశమైన మోరంపూడి జంక్షన్ వద్ద నిర్మింస్తున్న మోరంపూడి ఫ్లైఓవర్ ను ఆగస్టు 15 నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నమని పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. బుధవారం ఎంపీ దగ్గుపాటి పురందీశ్వరి, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్ తో కలిసి మోరంపూడి ఫ్లైఓవర్, సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ ప్రమాదాలను నియంత్రించే విధంగా జాతీయ రహదారి మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆగస్టు 15న నాటికి ప్రజల అంకితం చేయడం జరుగుతుందన్నారు.

జాతీయ రహదారి 216 పైన 1.42 కిలోమీటర్ల నిడివి తో నాలుగు లైన్ల ఫ్లైఓవర్ ను గతం లో 60 కోట్లు అంచనా వ్యయం తో ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సర్వీస్ రోడ్డు స్థల సేకరణ, ప్రాజెక్టుకు సంబంధించి ఇతర అభివృద్ధికి గాను సుమారు రు. 100 కోట్ల రూపాయల కేంద్ర నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేసి తమకు సమర్పించాలని జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ డి. సురేంద్రనాథ్‌కు సూచించారు. ఆగస్టు 15 నాటికి ఫ్లైఓవర్ ప్రజా వినియోగార్థం పూర్తిస్థాయిలోకి తేవటమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. రాజమహేంద్రవరం నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మోరంపూడి ఫ్లైఓవర్ గతంలో తమ ప్రభుత్వ హయాంలోనే రు.60 కోట్ల రూపాయల నిధులతో ప్రాజెక్టు శంకుస్థాపన చేయటం జరిగిందని, తదుపరి జాప్యం కారణంగా నేటి వరకు ఫ్లైఓవర్ పనులు నత్తనడకన సాగిందని ప్రస్తుతం మళ్లీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున ఫ్లైఓవర్ పనులకు అంచనా వేయవలసినదిగా నేషనల్ హైవేస్ ఆధారటి అధికారులకు సూచించడం జరిగిందని ప్రస్తుతం రు. 100 కోట్లతో ఫ్లైఓవర్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సాంకేతిక పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటన్నింటిని పరిష్కరించి త్వరలోనే పూర్తి చేస్తామని అందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్, ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి సురేంద్రనాథ్, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ ఆక్వా రైతుల దినోత్సవం

– చేపల రైతులు మన ఆర్థిక నాయకులు – సుమలత

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జాతీ ఆక్వా రైతులు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. జాతీయ ఆక్వారైతుల దినోత్సవం ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగింది. నీలి విప్లవ, భారతీయ జలచరాల పితామహుడు డాక్టర్ హీరాలాల్ చౌదరి చిత్రపటానికి పూలమాలలో వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ కోర్టులతో పాటు జీవశాస్త్రం మరియు ఫిషరీస్ డిపార్ట్మెంట్లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఫిషరీస్ లేబరేటరీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ప్రిన్సిపాల్ సుమలత మాట్లాడుతూ చేపల పెంపకందారులు, ఆక్వాకల్చర్ పరిశ్రమ నిపుణులు మరియు ఇతర వాటాదారుల అమూల్యమైన సహకారాన్ని గుర్తించి, ప్రశంసించడానికి ప్రతి సంవత్సరం జూలై 10వ తేదీన జాతీయ చేపల రైతు దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. చేపల రైతులు మన ఆర్థిక నాయకులు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ విభాగాన్ని అభినందించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఆక్వాకల్చర్ సీఈవో దయాహున్ ఖోంగ్లా మాట్లాడుతూ నీలి విప్లవంలో సాంకేతిక పద్ధతులను వివరించారు. కృత్రిమ మేధస్సు ను ఉపయోగించి ఆక్వా ఉత్పత్తిని పెంచే విధానాలను వివరించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పి.రామమోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో పాఠాలతో పాటు క్షేత్ర పర్యటన ద్వారా మరిన్ని విషయాలు తెలుసుకోవాలని, ఫిషరీస్ చదువుతున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఫిషరీస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. ఎఫ్. ఇ సైంటిస్ట్ డాక్టర్ శ్యామల, ఎస్‌కేబి ఆర్ డిగ్రీ కళాశాల జువాలజీ, ఆక్వాకల్చర్ లెక్చరర్ డాక్టర్ పి.సాయిబాబా,జిల్లా స్థాయి కమిటీ సభ్యులు సూర్యారావు దొర, ఎస్ జి ఎస్ ఆక్వా సొల్యూషన్స్ పారిశ్రామికవేత్త మధు తాళ్లూరి,ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ ఎన్ మూర్తి, ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె.నరసిం హమూర్తి, అధ్యాపకులు మహమ్మద్ అలీ, జీవశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బి.శ్రీను, అనిల్, అనూష, హర్షిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వృత్తిపట్ల అంకితభావంతో పని చేశా

– గ్రూప్ కమాండర్ కల్నల్ దాస్

కాకినాడ రూరల్, మేజర్న్యూస్ : వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసి నేడు పదవి విరమణ చేయడం ఆనందంగాఉందనికాకినాడ ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ కల్నల్ సభ్యసాచి దాస్ అన్నారు. స్థానిక అశోక్ నగర్ కాకినాడ ఎన్‌సిసి గ్రూప్‌హెడ్ క్వార్టర్స్‌లో కమాండర్ సభ్యసాచి దాస్ పదవి విరమణ కార్యక్రమం ఎన్‌సిసి స్టూడెంట్స్ సిబ్బంది మధ్య జరిగింది. ముందుగా దాస్ పదవి విరమణ చేసినూతనంగా గ్రూప్ కమాండర్‌గా నియమితులైన రితిన్‌మోహన్ అగర్వాల్ కు బాధ్యతలు అప్పచెప్పడం జరిగింది. అనంతరం ఎన్‌సిసి ఆర్మీ, నావి, ఎయిర్ ఫోర్స్ స్టూడెంట్స్‌తోగార్డ్ ఆఫ్ హానర్ గౌరవ వందనం స్వీకరించారు. సిబ్బంది పుష్పమాలతో కమాండర్ దాస్ వారి సతీమణి పింకీ ప్రధాన్‌లకు పదవి విరమణ అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమాండర్ నితిన్‌మోహన్ అగర్వాల్ మాట్లాడుతూ కాకినాడ హెడ్ క్వార్టర్స్‌కి రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ గ్రూపుకి మరింత పేరు తీసుకొస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో 13 యూనిట్ల ఎన్‌సిసి అధికారులు,కాకినాడ గ్రూప్ అధికారు తదితరులు పాల్గొన్నారు.

పందుల వలన రైతులకు పంటనష్టం

అంబాజీపేట,మేజర్న్యూస్ : పందుల వలన రైతుల పంటను నాశనం చేస్తున్నాయనిఅనేకసార్లుపిర్యాదులుచేసిన పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. అంబాజీపేట మండలం మాచవరం పంచాయతీ పరిధిలో రైతుల పంటలను ధ్వంసం చేయుచున్న పందులు, ఆంబోతుల విషయమై గతంలో పలు పర్యాయాలు మాచవరం పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు. కొర్లపాటి కోటబాబు ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి అమలాపురం వారిని శ్రీ ధరణి రైతు సమాఖ్య సంఘ సభ్యులు పత్తి దత్తుడు, మట్టపర్తి పరమేశ్వరరావు,మోకా పండు,అత్తిలి వెంకటేశ్వరరావు,పరసా సత్తిబాబు, మేడిదిదొరబాబు,బావన త్రిమూర్తులు, కాంద్రేకుల బాలకృష్ణలు పిర్యాదు చేసి రైతులపంటలను కాపాడవలసినదిగా కోరుతూ వినతి పత్రం అందచేసారు. పందుల పెంపకం దారులతో రెండు మూడు రోజుల్లో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు శాశ్వత పరిష్కారం చూపుతామని డి.ఎల్.పి.ఓ హామీ ఇచ్చినారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

అంబాజీపేట,మేజర్న్యూస్ : కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యనురాష్ట్రప్రభుత్వం అందిస్తుందని ఎంపీపీదొమ్మేటివెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట నాగమల్లి చెట్టువద్ద ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కిట్లను హెచ్ఎం వి.సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగబత్తుల శాంతికుమారిలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి యూనిఫారములు, షూలు, టైలు, పాఠ్య పుస్తకాలతో పాటు నోటు పుస్తకాలను కూడాప్రభుత్వం అందిస్తుంది అన్నారు.ప్రభుత్వంఇస్తున్న పథకాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సుంకర పేరయ్య నాయుడు,పేరి శ్రీనివాస్,నాగాబత్తుల సుబ్బారావు, శీలం మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ విలేజ్‌లో అరాచకం

బరితెగించిన గరికిపాటి డవలపర్స్

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

ప్రకృతి అందాల పంటసాగు పొలాలతో ఆ ప్రాంతంలో మంచి నీటి వనరులతో మూడు పంటలు పండు తొందడంతో రైతులు ఎంతో ఆనందంగా వరి చేలలో వరిసాగు చేసుకుంటున్నారు. పచ్చని పొలాలతో ఆనందం ఆరోగ్యం రెండూ వారికి అందుతున్నాయి. అటువంటి వాతావరణంలో గరికిపాటి డవలపర్స్ ఆ ప్రాంతంలో కాలు మోపారు. పచ్చని వాతావరణంలో ఉన్న పొలాలను తక్కువ రేటుకు కొనుగోలు చేశారు. సుమారు నలభ్భై అయిదు యకరాలకు పైగా చేజిక్కించుకున్నారట. అక్కడ నుంచి మాయ ఆట ప్రారంభించారు. పుంత రోడ్డును తమ ఇష్టారీతిన తారురోడ్డుగా పోశారు. మొత్తం భూమి చుట్టూ ప్రహారీ గోడ చ్కెనా వాల్‌లా నిర్మించారు. కొన్ని యకరాలకు భూమార్పిడి చేశారట...అది అక్రమంగానే భూమార్పిడి జరిగినట్లు రైతులు వాపోతున్నారు. సర్వ నెంబరు 368లో 9 యకరాలు, 367/2 య 1, 369లో యకరాలు 2, 372/1లో 80 సెంట్లు, 368/3లో 71 సెంట్లు మాత్రం భూమార్పిడి జరగగా ఇంకా ముప్పై యకరాలకు పైగా భూమార్పిడి జరపకుండా అక్రమ వెంచర్ వేసేసారని చెబుతున్నారు. రుడా నుంచి అనుమతులు తీసుకోకుండానే బరితెగించారు. మొత్తం భూమిని ప్లాట్లుగా విడగొట్టారు.. తారు రోడ్లు, డ్రెన్లు నిర్మించేశారు. ఇంత జరుగుతున్నా ఒక్క అధికారి అంటే ఒక్క అధికారి అడ్డుకోకపోవడం కొసమెరుపు.. లక్షలాది రూపాయలు అధికారులకు ముట్ట చెప్పడంతో కనీసం అటువైపు కన్నెత్తి చూడలేదని సమాచారం. పది శాతం సామాజిక స్థలం, లక్షల రూపాయల ప్రభుత్వ ఫీజులు ఎగ్గొట్టేశారు .

అంతా అక్రమమే..రాజమండ్రికి వెళ్లే నేషనల్ హైవే ఆనుకొని వున్న పుంతరోడ్డు సుమారుగా మూడు కిలోమీటర్ల పుంతను తారు రోడ్డుగా తయారుచేశారు. రైతులుఈరోడ్డువాడకూడదని హెచ్చరికలు జారీ చేయడానికి ప్రయత్నించగా వారు తిరగబడటంతో తోక ముడిచినట్లు చెబుతున్నారు. మొత్తం యకరాల్లో వ్యవసాయ భూమికి చుట్టూ ప్రహారీ గోడను కట్టేసారు. 1000 గజాల్లో సింగిల్, డబుల్ బెడ్‌రూమ్ విల్లాస్ నిర్మిస్తున్నారు. అంతర్గత ప్లాట్లకు నాలుగు వైపులా గోడలు కట్టి, తారు, సిమ్మెంటు రోడ్లు నిర్మిస్తున్నారు. డ్రెన్లు కట్టేసారు. ఎక్కడా కూడా సామాజిక స్థలం వదలలేదు. సుమారుగా నాలుగు యకరాల సామాజిక స్థలాన్ని మింగేశారు.

గరికిపాటి డవలపర్స్ అక్రమాలపై నూతన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి లు చట్టప్రకారం చర్యలు తీసుకుని అమాయక ప్రజలు మోసపోకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఎస్‌సీసీఎల్) ద్వారా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, కేఎస్‌సీసీఎల్ ఛైర్‌పర్సన్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లో కేఎస్‌సీసీఎల్ 43వ డైరెక్టర్ల బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ షాన్ మోహన్.. కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్, కేఎస్‌సీసీఎల్ సీఈవో, ఎండీ జె.వెంకటరావుతో కలిసి స్మార్ట్ సిటీ ప్రోజెక్ట్ పనులు పై సమీక్షించారు. తొలుత కేఎస్‌సీసీఎల్ ద్వారా చేపట్టిన పనుల పురోగతి, ఇంతక ముందు డైరెక్టర్ల బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. అనంతరం సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా స్మార్ట్‌సిటీ మిషన్ ప్రాజెక్టు క్రింద ఇప్పటి వరకూ పూర్తయిన పనుల వివరాలు, ప్రస్తుతం జరుగుతున్న పనుల ప్రగతిపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ పట్టణాన్ని ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ కు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ.194.42 కోట్లు రావలసి ఉందన్నారు. కేఎస్‌సీసీఎల్ ప్రాజెక్టు కింద వివేకానంద పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా 40 టీపీడీ కెపాసిటీ బయో-మెథనేషన్ ప్లాంట్ (వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్) నిర్మాణం, సరఫరా, ఇన్‌స్టాలేషన్, స్థలాన్ని చొల్లంగి నుంచి దుమ్ములపేటకు మార్చడం వంటి అంశాలపై పూర్తి నివేదిక సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.వెంకటరావు, కేఎస్‌సీసీఎల్ డైరెక్టర్, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డా.జే.వీ.ఆర్.మూర్తి, స్వతంత్ర డైరెక్టర్ టీ.వీ.ఎస్. కృష్ణకుమార్, కంపెనీ సెక్రటరీ ఎం.ప్రసన్నకుమార్, ఈఎన్‌సి పబ్లిక్ హెల్త్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ రద్దు చేసి, కనీస వేతనాలు అమలు చేయాలి

– ఐటీడీఏ ఎదుట కార్మికుల ధర్నా

రంపచోడవరం, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసి తీసుకొచ్చిన లేబర్ కోడ్ రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు, సాంఘిక సంక్షేమ పథకాల అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని, బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులు భాగంగా రంపచోడవరం ఐటీడీఏ ముందు బుధవారం కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అమలు చేయడం వల్ల ఈ ఎన్నికల్లో పూర్తి మెజారిటీ సాధించలేక సంకీర్ణ ప్రభుత్వం గా ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కనీస వేతనాలు రూ.26,000 ఇవ్వాలని, సాంఘిక సంక్షేమ పథకాలు రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ స్కీం లకి బడ్జెట్లో నిధులు పెంచాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ప్రజా గళంలో కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని, గత ప్రభుత్వం కార్మికుల ఆందోళన సందర్భంగా ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం నెరవేర్చాలని, కాంట్రాక్ట్ కార్మికుల్ని రెగ్యులర్ చేయాలని, ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలను అమలు చేయాలని, రంపచోడవరం కేంద్రంగా లేబర్ ఆఫీస్ ని ఏర్పాటు చేయాలని, సేంద్రియ వ్యవసాయంలో పనిచేస్తున్న కార్మికులకు 17 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వానికి ప్రజలు మంచి మెజార్టీతోటి సీట్లు ఇచ్చినందున రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఉద్యోగులు కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐటిడిఏ ఏవో కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో డి.ఎన్.వి. రమణ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్ల వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రమణమ్మ, రామలక్ష్మి, రామకృష్ణ, చెల్లాయమ్మ, సింగారమ్మ, సత్యవేణి, వెంకటలక్ష్మి, పోచమ్మ, రాధా, అన్నవరం, మంగయమ్మ, ఆనందకుమారి, చిట్టెమ్మ, పుష్ప, దేవి తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి వేడుకలకు అంకురార్పణ

పెదపూడి, మేజర్ న్యూస్ : పెదపూడి మండలం గొల్లలమామిడాడ బోడావారి వీధిలోని శ్రీ అభయ గణపతి ఆలయంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా వారికి వ్యాస పూర్ణిమ సందర్భముగా గురు పౌర్ణమి వేడుకలకు అంకురార్పణగా పుస్తక పూజా కార్యక్రమం నిర్వహిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి మూర్తి ఆధ్వర్యంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సేవా తత్పరులు అమ్మి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధినేత ద్వారంపూడి వెంకటరెడ్డి (చింతపండు) చే ఉదయం 6:35 లకు ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభించారు. ప్రతి సంవత్సరము ఇదే విధిగా గురు పౌర్ణమి వేడుకలకు ముందు అంకురార్పణ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని బాబా ఉత్సవ కమిటీ కన్వీనర్ ద్వారంపూడి యువ రాజారెడ్డి తెలిపారు. గురు పౌర్ణమి రోజున తెల్లవారుజామున సేజ్ హారతి మేలుకొలుపు అనంతరం బాబాకు ప్రత్యేక మహాభిషేకము సహస్రచన పంచ హారతి నిర్వహించడం, గ్రామపరవీధులలో బాబా వారి రథోత్సవము మధ్యాహ్న హారతి అనంతరము అన్న ప్రసాద వితరణ కార్యక్రమము, సాయంత్రం ధూప్ హారతి, శ్రీ అభయ గణపతి భజన భక్త బృందం మేడపాటి సాయిబాబా రెడ్డిచే ప్రత్యేక భజన కార్యక్రమాలు, రాత్రికి సేజ్ హారతి పవళింపు సేవ నిర్వహించడం జరుగుతుందని యువ రాజారెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ గురుపౌర్ణమి రోజున బాబా వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఆలయ కమిటీ తరపున ప్రతి ఒక్కరికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ సత్య దేవుని దర్శించుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంకు దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, డిసి రమేష్ బాబు, ఏఈఓ దామోర్ల కృష్ణారావు శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలోఆలయసూపర్డెంట్ కృష్ణారావు పాల్గొన్నారు.

వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించండి

– ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామచంద్రపురం మండలం లోక్ అదాలత్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వికాస్ డిగ్రీ కళాశాలలో హెల్మెట్ ధరించడం వల్ల లాభాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మైనార్టీ తీరేవరకు మోటారు సైకిళ్ళు నడపరాదని అలా నడిపి ప్రమాదాలు చేస్తే వారి పేరెంట్స్‌కి కూడా శిక్షలు ఉంటాయని అన్నారు. శిక్షణ పొంది ఆ తరువాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. విద్యార్థులపై క్రిమినల్ కేసులు నమోదు అయినప్పుడు వారు భవిష్యత్తులో ఉద్యోగాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన వెంకటరమణ, ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ, లోక్ అదాలత్ సిబ్బంది కె.విజయలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు ఆర్.ఆర్.కె., పి.జానకి, పోలీస్ సిబ్బంది కె.దుర్గాప్రసాద్, కళాశాల కరస్పాండెం

శ్రీ సత్య దేవుని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

అన్నవరం,మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంకు కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దంపతులు బుధవారం విచ్చేసి శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి, అమ్మవారిని దర్శించుకొన్నారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులను దేవస్థానం ఏఈఓ దామోర్ల కృష్ణారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఏఈఓ దామోర్ల కృష్ణారావు సత్యానంద్ రావు దంపతులకు శ్రీ స్వామివారి పోటో, ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ నక్కా సత్యనారాయణ, పిఆర్ఓ విభాగం గణపతిరావు, స్థానిక ఎస్సై కిషోర్ బాబు, స్థానిక బిజెపి నాయకులు చిరంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంత... అధికారులు నిశ్చింత

పెరవలి, మేజర్ న్యూస్ : తీపర్రు కాకరపర్రు గ్రామాల మధ్య నిడదవోలు నరసాపురం రహదారి పై ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంత ఏర్పడింది. రోడ్డు ఉపరితలం నుండి లోపలకు సుమారు మూడు అడుగులు మేర గుంత ఏర్పడటంతో వాహనదారులు ఎక్కడ ప్రమాదాలకు గురి అవుతారో అని అటుగా వెళుతున్న వాహనదారులు సదరు గుంతలో కర్రలు చెట్టుకొమ్మలు ఉంచి వాహనదారులను అలర్ట్ చేస్తున్నారు. ఇంత జరిగినా ఆర్ అండ్ బి అధికారులు ఎవరు ఇక్కడికి రాకపోవడం విపరీతమైన రద్దీ ఉండే ఈ రహదారిపై రాత్రి సమయాల్లో ఏదైనా జరగకూడనిది జరుగుతే బాధ్యత ఎవరిది అని వాహనదారులు భయాందోళన కు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు గుంతకు మరమ్మత్తులు చేయించవలసిందిగా కోరుతున్నారు.

ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలి

– పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శిరీష దేవి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ఉచిత ఇసుక పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజ్ఞప్తి చేశారు. ఉచిత ఇసుక పథకాన్ని రంపచోడవరంలో బుధవారం జెండా ఊపి ఎమ్మెల్యే శిరీష దేవి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఉచిత ఇసుక పథకం పేదవాడికి ఎంతో మేలు చేసే పథకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం పార్టీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్, ట్రాక్టర్ల యూనియన్ నాయకులు, కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే .. అడ్డతీగల మండలం దుశ్చర్తి గ్రామ సచివాలయాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాలశిరీషదేవి విజయభాస్కర్ బుధవారం సందర్శించారు.ఈపర్యటనలో భాగంగా అడ్డతీగలమండలందుశ్చర్తిసచివాలయాన్నిరంపచోడవరం శాసన సభ్యులు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ సందర్శించడం జరిగింది.ఈసందర్భంగాఎమ్మెల్యేశిరీషదేవి మాట్లాడు తూ సచివాలయానికి వచ్చిన ప్రజల సమస్యలన్నింటిని పరిశీలించి వాటిని పరిష్కారించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజా సమస్యలపైసచివాలయ సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్నస్కూల్ భవనాన్ని పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఆ పార్టీ ఈపార్టీఅని చూడకుండా అన్ని పార్టీల ప్రజలను ఎటువంటి తారతమ్యాలు లేకుండాప్రజలకుసంక్షేమపథకాలుఅందరికీ అందిస్తా మని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు సన్మానించడం జరిగింది. అలాగే ఆ గ్రామంలో కొన్ని కుటుంబాల ఇళ్ల వద్దకు ఎమ్మెల్యే శిరీష దేవి, విజయభాస్కర్ నేరుగా వెళ్లి పలువురుకుటుంబ సభ్యులతోకాసేపుమాట్లాడి,ఎటువంటి సమస్య లు ఉన్నా నేరుగా తమ వద్దకు వచ్చి కలవచ్చునని తెలిపారు.

ఈకార్యక్రమంలోదుశ్చర్తి గ్రామప్రజలు,అడ్డతీగల మండల అధికారులు, సచివాలయ సిబ్బంది,పోలీసులు,కూటమిపార్టీలనాయకులు, కార్యకర్త లు, అభిమానులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే నల్లమిల్లి

– ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

అనపర్తి,మేజర్ న్యూస్ : అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, రైస్ మిల్లర్స్ ఓనర్లు అందరూ కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించి, జ్ఞాపకను బహుకరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. వ్యాపార రంగంలో ఒక స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరు తమ ప్రాంత అభివృద్ధికై సహకరించాలని కోరారు.

పెరవలి మండలంలో పశుగ్రాస వారోత్సవాలు ప్రారంభం

– పాల్గొన్న ఏడి డా.రిషి ప్రసాద్

పెరవలి, మేజర్ న్యూస్ : జూలై 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగేపశుగ్రాస వారోత్సవాలు సంధర్భంగా పెరవలి మండలం పిట్టలవేమవరం గ్రామంలో జూలై 10వ తేదీ బుధవారం పశుగ్రాస వారోత్సవం జరిగినది. ఈ కార్యక్రమం లో డా.వి. రుషి ప్రసాద్ సహాయక సంచాలకులు నిడదవోలు వారు పాల్గొని పాడి రైతులకు మెరుగైన పశు గ్రాస సాగుకున్న ప్రాముఖ్యత గురించి వివరించారు మరియు పాడి రైతులుకున్న భూమి లో కొంతభాగం మెరుగైన పశు గ్రాసాల సాగు కి కేటాయించాలి తద్వారా రైతులకు పాల దిగుబడి పెరుగుతుంది అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.సల్మా, యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ రాజశేఖర్ మరియు ప్రజా ప్రతినిధులు, పాడి రైతులు పాల్గొన్నారు.

పెరవలి పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు ప్రారంభం

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల కేంద్రం పెరవలి గ్రామంలో జూలై 10వ తేదీ బుధవారం చేపట్టిన పారిశుద్ధ్య పనులను పెరవలి గ్రామపం చాయతీ ఇన్చార్జి కార్యదర్శి పీ లక్ష్మీనారాయణ దగ్గర ఉండి పర్యవేక్షించారు. గత కొంతకా లంగా పెరవలిగ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన చెత్తను పిచ్చి మొక్కలను తొలగిస్తూ శానిటేషన్ పనులు జంగల్ క్లియరెన్స్ పనులను పంచాయతీ సిబ్బంది కార్తీక్, శికామణి తదితరులు దగ్గరుండి చేయించారు. పెరవలి పశు వైద్యశాల వద్ద ఉన్న వాటర్ సప్లై లైను కు మరమ్మత్తులు చేయించారు. అయితే గ్రామంలో పందుల బెడద విపరీతంగా ఉందని పరిసర గ్రామాల్లో ఎక్కడా లేని పందులు పెరవలి గ్రామంలో ఇల్లమధ్య ఇదేచ్ఛగా తిరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. పంచాయతీ సిబ్బంది దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నారు.

మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్: పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం ఆల య అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్. రామ మోహనరావు ఆధ్వ ర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మ వార్కి మఖ నక్షత్రం సందర్భంగా పంచామృతాభిషేకం, బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్(నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ,శివ తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకుని, అమ్మవారిని దర్శించుకు నేందుకు వచ్చే భక్తులు, యాత్రికులు సౌకర్యార్థం క్యూలైన్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్యూలైన్‌లను, పారిశుద్ధ్య పనులను, దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు పరిశీలించడం జరిగింది.

శాకంబరిగా చింతలూరు నూకాంబిక అమ్మవారు

ఆలమూరు,మేజర్ న్యూస్ : గుప్త నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారు భక్తులకు శాకంబరిగా దర్శనమిచ్చారు. పూర్వం ఒకానొక సమయంలో దుర్గమాసు రుడు అనే రాక్షసుడు భూమిని ఆక్రమించి ఇక్కడ యజ్ఞ యాగాది క్రతువులు జరగ కుండా అడ్డుకోవడంతో కరువు సంభవించింది. అప్పుడు మునుల ప్రార్థనతో అమ్మవారు శతాక్షి దేవిగా అవతరించి వానలు కురిపించారు.అలాగే జీవుల ఆకలి బాధలు తీర్చడానికి శాకములు ప్రసాదించారు. దానితో ప్రజల ఆకలి బాధ తీరింది. అప్పటి నుంచి అమ్మవారిని ఆషాడమాసంలో శాకంబరీ దేవి గా అలంకరించి పూజించడం ఆనవాయితీగా వస్తుంది. బుధవారం ఆషాడ శుద్ధ చవితి తో కూడిన పంచమి రోజు చింతలూరు శ్రీ నూకంబిక అమ్మవారిని 108 కిలోల వివిధ రకాల కూరగాయలతో శాకాంబరిగా భక్తులు అలంకరించారు. ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.

కోనో కార్పస్ చెట్లు తొలగించాలి

– కమిషనర్‌కు విన్నవించిన సీనియర్ జర్నలిస్టు సూర్యనారాయణ

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం పట్టణంలోని ఆర్ఆర్ పార్కులో గల కొనో కార్పస్ చెట్లు తొలగించాలని సీనియర్ జర్నలిస్టు మేడిది సూర్యనారాయణ మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించారు. బుధవారం ఉదయం కమిషనర్ను ఆయన కార్యాలయంలో కలిసి రాజా రాం మోహన్ రాయ్ పార్కులో సుమారు 23 కోనో కార్పస్ చెట్లు విస్తారంగా పెరిగి ఉన్నాయని, పర్యావరణం, ప్రజల ఆరోగ్యా నికి హాని కలిగించే ఈ చెట్లు తొలగింపును తొందరలో చేపట్టాలని కమిషనర్ ను కోరారు. ఈ పార్కులో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో అధిక సంఖ్యలో వాకర్స్ విచ్చేస్తారని,పార్కులో సాయం కాలం వేళ పిల్లలు ఆట లాడుకునేందుకు, సేద తీరేందుకు విచ్చేస్తారని, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు కమిషనర్ సత్వర చర్యలు గైకొంటారని ఆశిస్తున్నాని సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ తెలిపారు.

శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాల అధిరోహించాలి

– జడ్పిటిసి జ్యోతి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : విద్యార్థులు కష్టమైన ఇష్టంతో శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని జడ్పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్రామ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన జడ్పిటిసి జ్యోతి, స్థానిక నాయకులు విద్యార్థులకు బుక్స్, బ్యాగ్స్ ,షూస్,టై, బెల్ట్, పంపిణీ చేశారు అనంతరం పాఠశాల నందు 40 లక్షల వ్యయంతో నిర్మించిన అభివృద్ధి పనులను జడ్పిటిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీచైర్మన్ చక్రవేణి,కమిటి సభ్యులు, పాల్గొన్నారు.

పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామంలో మండల వ్యవసాయాధికారి కె.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రం నందు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి సంజయ్ కుమార్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ పొలంబడి 14 వారాలు నిర్వహించడం జరుగుతుందని, రైతులందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు. పొలంబడిలో భాగంగా 25 మంది పొలంబడి రైతులను, 5గురు నాన్ పొలంబడి రైతులను ఎంపిక చేసి బేస్ లైన్ సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు, రైతులకు ఫ్రీ బ్యాలెట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. అనంతరం పొడి విత్తన శు ద్ధి గురించి ఒక కెజి విత్తనానికి 8 గ్రా.ల సూడోమోనాస్ విత్తన శు ద్ధి చేయాలని ఏఓ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు మేడిద శ్రీనివాస్, అడపా గంగాధరం, పి.సుబ్బారావు, నల్లల గోవిందు, కె.పాపారావు, పి.నాగేశ్వరరావు, విఏఏలు విజయదుర్గ, అమృత, జ్యోతి, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి 'స్వచ్ఛంద సంస్థలు' ముందుకు రావాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులను అభివృద్ధి పరిచే విధంగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో నెదర్లాండ్, రెడ్డిస్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గిరిజన ప్రాంతంలో ప్రత్తి వ్యవసాయం గ్రామీణ వికాస కేంద్రం ద్వారా ప్రత్తి పంటలను అభివృద్ధి చేసే విధంగా ప్రాజెక్ట్ అధికారి వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ముందుగా నెదర్లాండ్ రడిస్ ప్రతి నిధుల బృందం ఈ ప్రాంతంలో ఆర్గానిక్ కాటన్ ప్రస్తుతము 4 వేల ఎకరాలలో సాగు చేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో పదివేల ఎకరాలలో ప్రత్తి పంట సాగు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని ప్రతినిధుల బృందం ప్రాజెక్ట్ అధికారి వివరించడం జరిగింది. స్వీట్ ఆరెంజ్ మొక్కలు, ప్రత్తి జిన్నింగ్ కొరకు మిషనరీ ఏర్పాటు, పసుపు, జీడిపప్పు మార్కెటింగ్ కొరకు నెదర్లాండ్ బృందం ప్రాజెక్ట్ అధికారితో చర్చించడం జరిగింది. మా సంస్థ ద్వారా గిరిజన రైతులకు శిక్షణ ఇచ్చి మా ద్వారా పండించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కు లింకేజీ చేయుటకు రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని బృందం తెలియజేయడం జరిగింది. ఐటీడీఏ ద్వారా డబ్బా, నిమ్మ, కొబ్బరి, జాఫర్, మామిడి మొక్కలు, మునగ, బత్తాయి, డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు గిరిజన రైతులకు మొక్కలు ఉచితముగా పంపిణీ చేసి గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు సంరక్షణ కొరకు కూలి డబ్బులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని నెదర్ల్యాండ్ బృందానికి ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే వివరించడం జరిగింది. ఈ ప్రాంతంలో ఎక్కువగా జీడిమామిడి పంటల సాగు ఎక్కువగా ఉన్నదని అదేవిధంగా మారేడుమిల్లి, వై.రావరం మండలాలలో జాఫ్రా గిరిజనులు సాగు చేయుచున్నారని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. గ్రామీణ వికాస సంస్థ ద్వారా ఎక్కడెక్కడ ప్రత్తి పంట వేయుచున్నది అదేవిధంగా ఐటీడీఏ ద్వారా ఏ సహాయ సహకారాలు కావాలో ప్రతిపాదనలు సమర్పించాలని ప్రతినిధుల బృందానికి ప్రాజెక్ట్ అధికారి తెలియజేయడం జరిగింది. ముందుగా ప్రాజెక్ట్ అధికారికి నెదర్లాండ్ ప్రతినిధులు బృందం పుష్పగుచ్చాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలియం, లూడ్, యోమి, యోస్ట్ అనిల్ కుమార్, మీనాల్, రోనాల్డ్, విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలచే రైతు సదస్సు

పెరవలి, మేజర్ న్యూస్ : కొద్దిపాటి మెలకువలను వరిసాగులో పాటిస్తూ శాస్త్రీయ విధానాలను ఆచరిస్తే వరి సాగులో ఖర్చు గణనీయంగా తగ్గటమే కాక నాణ్యమైన స్థిరమైన దిగుమతులను పొందవచ్చునని తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. జూలై 10వ తేదీ బుధవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి రైతు సేవ కేంద్రం వద్ద జరిగిన రైతు సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సభకు అధ్యక్షత వహించారు. మండలంలోని వివిధ గ్రామాలు రైతుల పాల్గొన్న ఈ సదస్సుకు ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ పి అమ్మాజీ డాక్టర్ ఎస్ హైమా జ్యోతి లు అతిథులుగా విచ్చేసి రైతులకు సాగు మెలకువలను వివరించారు. డాక్టర్ నరసింహారావు మాట్లాడుతూ ప్రస్తుతం సార్వవరి నారుమడి నుండి నాట్లు వేసుకునే దశలో ఉందని వరి నాట్లు ముమ్మరంగా మొదలయ్యాయని అన్నారు వరిలో సాధారణ రకాలకు 36 కిలోలు నత్రజని 24 కిలోల పొటాషియం 24 కిలోల భాస్వరం ఇచ్చే ఎరువులు వేస్తే సరిపోతుందన్నారు పైరుకి ఎరువుల రూపంలో అయితే 78 కిలోల యూరియా 150 కిలోల సింగల్ సూపర్ ఫాస్ఫేట్ 40 కిలోల ఫాస్ఫరేట్ ఆఫ్ పొటాషియం రూపంలో వేసుకోవాలన్నారు. ఎరువుల ఖర్చు తగ్గించుకుంటే భూసారం పరిరక్షించబడటమే కాకుండా చీడపీడల ఉధృతి తగ్గుతుంది అన్నారు. కాండం తొలిచే పురుగు నివారణకు ఎస్ఫేట్ 1.5 గ్రామ్స్ లేదా కాస్ట్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు లేదా క్లోరంటని లిప్రోల్ 0.4 మిల్లీలేటర్ పర్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు డాక్టర్ పి. అమ్మాజీ మాట్లాడుతూ నాటిన తొలినాలలో వేయవలసిన కలుపు మందులు బ్రిటి క్లోరో 600 మిల్లీలీటర్ ఇసుకలో కలిపి నాటిన 3 నుండి 5 రోజు లకు పొలంలో చల్లాలన్నారు లేదా బెన్ సెల్ఫ్ యురాన్యస్ ప్రీతి లాక్రోర్ నాలుగు కిలోలు 20 కిలోల ఇసుక లో కలిపి చల్లాలన్నారు డాక్టర్ ఎస్ హైమా జ్యోతి మాట్లాడుతూ సార్వాలో సాగు ఖర్చు తగ్గే మెలకువలను వివరించారు ఎక్కువ నీకరాదాయం వచ్చే పంటల సరళని వివరించారు. ఈ సభకు విచ్చేసిన రైతులు సమగ్ర పంటల విధానంపై ప్రదర్శన క్షేత్రం నిర్వహించమనికోరారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు నిర్వహించిన సదస్సుకు మండల వ్యవసాయ శాఖ అధికారులతో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొని 19 తెలియజేసిన శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆకుల సుబ్బరాయుడు, కోటిపల్లి అప్పారావు పొప్పుప్పు నాగేశ్వరరావు అడబాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'పిఎం ఎస్ఎంఎ'లో గర్భిణీలకు వైద్య సేవలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పిఎం ఎస్ఎంఎ) లో భాగంగా రంపచోడవరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో గైనకాలజిస్ట్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.లక్ష్మి ఆధ్వర్యంలో 110 మంది గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు. గర్భిణీలలో వచ్చే సమస్యలు, గర్భిణీ స్త్రీలు పాటించాల్సిన జాగ్రత్తలు వివరించడం పాటు గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసి బ్లడ్ టెస్ట్‌లు చేసి తద్వారా మందులు ఇవ్వడం జరిగింది. దీనిపై ప్రత్యేకంగా పర్సనల్ హైసేన్ న్యూట్రిషన్ గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మి మాట్లాడుతూ ప్రతీ నెలా జరుగుతున్న పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్క గర్భిణీలు ప్రసవానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గర్భిణీలను మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం ప్రతీ నెల రెండో వారంలో రెండు రోజులు జరుగుతుందని తెలిపారు. చుట్టు ప్రక్కల గ్రామాలలో నివసిస్తున్న ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, ఎవరైనా తెలిసినవారికి మనవంతు బాధ్యతగా తెలియజేసే బాధ్యత అందరిపై ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి తెలియజేశారు.

మండలంలో ఇంటింటికి ఆధార్ కార్డ్ సర్వే

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని 16 సచివాలయాల్లో ఇంటింటికి ఆధార్ కార్డు సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు తెలిపారు.

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల ఆధార్ కార్డు లేని వారికి సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. మండలంలోని 16 సచివాలయాల్లో బుధవారం నుండి సర్వే ప్రారంభించామన్నారు.

బడదనాంపల్లిలో రెవిన్యూ సదస్సు నిర్వహించిన సబ్ కలెక్టర్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని బదనాం పల్లి గ్రామంలో బుధవారం రెవెన్యూ గ్రామ సదస్సును రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ నిర్వహించారు.

ప్రజల నుండి 10భూ సంబంధిత అర్జీలు స్వీకరించారు. మండలంలో ప్రతి బుధవారం రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగు తుందని సబ్ కలెక్టర్ తెలిపారు.

అనంతరం పాఠశాల విజిట్ చేసి పిల్లల పఠన సామర్థ్యం తెలుసుకున్నారు. రాజవొమ్మంగి పీహెచ్సీలో రోగులకు అందుతున్న సేవలను వైద్యులను అడిగి తగు సూచనలు ఇచ్చారు. సబ్ కలెక్టర్ వెంట తాసిల్దార్ సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రెండు గ్రామాల్లో ఖరీఫ్ పంటకు విరామం

– రొయ్య చెరువుల్లోని స్లజ్జ డ్రెయిన్లోకి తోడేస్తున్నారని రైతులు ఆందోళన
– డ్రెయిన్లో వల కట్లు తొలగించకపోతే వ్యవసాయం చేయలేమని రైతులు ప్రకటన

అల్లవరం, మేజర్ న్యూస్ : రొయ్యల చెరువుల్లోని ఆక్వా వ్యర్థాల (స్లజ్) మురుగునీరు దిగే మురుగు బోదెలు, రెవెన్యూ డ్రెయిన్లోకి ఆక్వా రైతులు యంత్రాల సహాయంతో తోడేస్తున్నారని, దీంతో మురుగుబోదెలు మూసుకుపోయి పల్లపు ప్రాంతాల్లోని వరి పోలాలను ముంపు బారిన పడి వరి పండించే రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని అల్లవరం, రెల్లుగడ్డ గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అల్లవరంలోని రైతు నాయకులు బొక్కా శ్రీను ఆధ్వర్యంలో బుధవారం ఆయన నివాసంలో రెండు గ్రామాలకు చెందిన రైతులు సమావేశమై ఎ రెల్లుగడ్డ. అల్లవరం రెవెన్యూ గ్రామాల్లోని ముంపు ప్రాంతాల్లో ఖరీఫ్ పంటకు విరామం ప్రకటించారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి పీహెచ్‌సీ కూడా 3 షిఫ్టులతో 24/7 నడపాలి

– పిహెచ్‌సీ వైద్యులు, వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పని వేళల్లో తప్పనిసరిగా పీహెచ్‌సీలో అందుబాటులో ఉండాలి
– నైట్ డ్యూటీలో రాత్రి 8గం॥ నుంచి ఉదయం 8 గం॥ వరకు స్టాఫ్ నర్సుకి తోడుగా నైట్ వాచ్మెన్ విధులు నిర్వహించాలి
– ఎవరైనా కంప్లైంట్ చేస్తే డిడివో చర్యలు తీసుకోవాలి.
– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరావు

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్: జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు వైద్య సిబ్బంది 24/7 ప్రజా ఆరోగ్య దృష్ట్యా షిఫ్టులువారివిధులు నిర్వహించాలనిఆదేశాలు జారీ చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి పీహెచ్‌సీ కూడా 3 షిఫ్టులతో 24/7 నడపాలని సంబంధిత వైద్యాధికారులు మరియు సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పని వేళల్లో తప్పనిసరిగా పీహెచ్‌సీలో అందుబాటులో ఉండాలన్నారు. పీహెచ్సీలో సిబ్బంది అందుబాటులో లేరనే దానిపై,ఇకపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన సంబంధిత వారిపైకఠినచర్యలకు బాధ్యత వహించాలని తెలియచేశారు. మరియు తదుపరి చర్య కోసం చర్య నివేదికను జిల్లా కలెక్టర్ వారికి, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డిపార్ట్మెంట్ వారికి మరియు కమిషనర్ఆఫ్ఫ్యామిలీ వెల్ఫేర్వారికి సమర్పించబడుతుంద న్నారు.ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (ట్రావెలింగ్ అలవెన్స్) రూల్స్, 1996లోని రూల్ 46 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వఉద్యోగి యొక్క విధి పరిధిని నిర్వచించ బడుతుందని, ఈ విధంగా,రాష్ట్ర ప్రభుత్వంలోని ఏదైనా కార్యాలయంలో పోస్ట్ చేయబడిన ప్రతి ఉద్యోగికి, ప్రధాన కార్యాల యం స్థిరంగా ఉంటుంది. పోస్ట్ చేయబడిన ఉద్యోగి ఏ ప్రదేశానికి అయినా డ్యూటీలో కొనసాగడానికి అనుమతిం చకపోతే అదే హెడ్ క్వార్టర్స్‌లోనివసిస్తారు.అధికారి కోరినప్పుడుఅన్ని సమయాల్లో అధికారిక విధి కోసం అందుబాటులో ఉండాలని, సమర్థవంతంగా తనిఖీ చేయవలసి ఉంటుందన్నారు .ప్రభుత్వ ఉద్యోగులు నిత్యం విధుల్లో ఉండాలన్నారు.వారు తమ హెడ్ క్వార్టర్స్‌లో లేదావారి అధికార పరిధిలో అందుబాటులో లేకుంటే, పరిపాలనకు అంతరాయం కలిగిస్తుంది.

ప్రభుత్వం ఈ విషయంలో దీనికి సంబంధించి, అందరు అధికారులు మరియు ఉద్యోగులు మరియువారినియంత్రణస్థిరంగా హెడ్ క్వార్టర్స్‌లో ఉండేలా మరియు వారి హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎం & హెచ్‌వోలు, పిహెచ్‌సి, యుపిహెచ్‌సి, పిపి యూనిట్లు, యుఎఫ్ డబ్ల్యుసి యొక్కఅందరు మెడికల్ ఆఫీసర్లను ఆదేశిస్తున్న మన్నారు. ఈసూచనలనుఖచ్చితంగా పాటించవల సిందిగామరియు వారి సిబ్బంది మరియుఅధికారులందరినీ ఆదేశించవ లసిందిగా కోరడమైనది. ఈ సూచనలను ఉల్లంఘించిన సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారని ఆయన ప్రజల తెలియజేశారు.

కార్మికుల హక్కుల కోసం పోరాటమే డిమాండ్స్ డే

పెద్దాపురం, మేజర్ న్యూస్ : కార్మికుల హక్కుల కోసం పోరాటమే దేశవ్యాప్తంగా డిమాండ్స్ డే జరుగుతుందని సిఐటియు తెలిపారు. బుధవారం పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్, ఆశా వర్కర్స్, మిడ్డే మీల్స్ వర్కర్స్, పెయింటింగ్ వర్కర్స్,ఈ కార్యక్ర మానికి హాజరయ్యారు. సిఐటియు మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లాడుతూ మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చిందని, వచ్చినా, కార్మిక చట్టాలపై భారాలు మోపడం ప్రారంభించిందని, పిఎఫ్‌పై పెనాల్టీలు తగ్గించి కంపెనీ యజమాన్యాలకు లాభాలు అందించిందన్నారు. లేబర్ కోడ్‌లను అమలుచేయడానికి ప్రయత్నం చేస్తుందని, దీనిని కార్మిక వర్గం ప్రతిఘటించాలని ఆయన కోరారు. కనీస వేతనాలు అమలు చేయడంలో చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కనీస వేతనాలు రివైజ్ చేయడానికి ప్రభుత్వానికి 11 ఏళ్ళు పూర్తి అయినా మార్పు చేయడం లేదని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడిగట్ల సత్తిబాబు, ఎస్.శ్రీనివాస్, దాడి బేబి, స్నేహలత, సూర్యకుమారి, తైనాల శ్రీను, వడ్డి సత్యనారాయణ, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్స్ డే సందర్భంగా కార్మికుల కోరికలను పరిష్కరించాలి

– తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా
– ధర్నా అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : దేశవ్యాప్త డిమాండ్స్ డే పిలుపులో భాగంగా పి గన్నవరం మండలంలో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. కేంద్రంలో, రాష్ట్రంలో గత ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా, కార్పోరేట్లకు అనుకులంగా పనిచేసాయి. అంగన్వాడి, ఆశా, మధ్యహ్నభోజన పథకం, నేషనల్ హెల్త్ మిషన్, వెలుగు, ఉపాధి హామీ, మెప్మా, సమగ్ర శిక్ష, ఆయూష్ కేంద్రియ వ్యవసా యం, 108, 104 తదితర అన్ని పథకాల కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించగ పోగ కనీస వేతనాలు చెల్లించలేదని, భవన నిర్మాణకార్మికుల సంక్షేమపథకాలను నిలిపివేసింది అని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్, కంటింజెంట్, పార్టెం, గెస్ట్ తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయకపోగా నూతన పెన్షన్ స్కీం తీసుకుని వచ్చింది. విశాఖస్టిల్ ప్లాంట్ను ప్రయివేటికరణ చేయుటకు మొగ్గుచుపుతున్నది.

ట్రాన్స్పోర్టు కార్మికులకు కంద, కొబ్బరి వోలుపు మరియు దింపు, కార్మికులకు ఎటువంటి సంక్షేమ బోర్డులు తీసుకుని రాలేదు. కావున నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం మా యొక్క డిమాండ్ని పరిష్కరించాలి అని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాము.

వెంటనే మా సమస్యలను పరిష్కరించాలిఅని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బండి వెంకట లక్ష్మి జిల్లా, సి.ఐ.టి.యు. అధ్యక్ష్య రాలు, కే.నాగ లక్ష్మి అంగన్వాడి మండల యూనియన్ లీడర్, పుష్ప మండల ఆశ అధ్యక్షురాలు, కే.జయలక్ష్మి మండల మిడ్ డే మీల్స్ అధ్యక్ష్యురాలు మరియు అంగన్వాడి టీచర్స్, హేల్పెర్స్, ఆశ వర్కర్స్, మిడ్ డే మీల్స్ వర్కర్స్ పాల్గొన్నారు.

మత్స్యరంగం ఆహార భద్రతలో ముఖ్యంగా ప్రోటీన్ సెక్యూరిటీలో గణనీయమైన పాత్రవహిస్తుంది

– నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డే సందర్భంగా ఆక్వారంగా అభివృద్ధికి కృషిచేసిన డాక్టర్ హీరా లాల్ చౌదరి, డాక్టర్ కే హెచ్ ఆలీ కున్హి శాస్త్రవేత్తల స్మరించుకోవడం మన కర్తవ్యం
– జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : మత్స్య రంగం ఆహార భద్రతలో ముఖ్యంగా ప్రోటీన్ సెక్యూరిటీలో గణనీయమైన పాత్ర వహిస్తుందని, మత్స్య ఉత్పత్తులు అన్ని వయసుల వారు తినుటకు అనుకూలంగా ఉంటాయని జిల్లా మత్స్యశాఖ అధికారి వి. కృష్ణారావు పేర్కొన్నారు. నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డే సందర్భంగా ఆక్వారంగానికి విశిష్టమైన కృషిచేసి చేపల బ్రీడింగ్ ప్రక్రియ విజయవంతంగా చేసిన డాక్టర్ హీరా లాల్ చౌదరి, డాక్టర్ కే హెచ్ ఆలీ కున్హి శాస్త్రవేత్తల కృషిని స్మరించుకుంటూ కడియం ఫిష్ సీడ్ ఫారంలో బుధవారం ఘనంగా కార్యక్రమాన్ని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య రంగం ఆహార భద్రతలో ముఖ్యంగా ప్రోటీన్ సెక్యూరిటీలో గణనీయమైన పాత్ర వహిస్తుందని మత్స్య ఉత్పత్తులు అన్ని వయసుల వారు తినుటకు అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆక్వా రైతులు, చేపలు రొయ్యలు అమ్మేవారు, చేపలు రొయ్యలు వంటకాలు తయారు చేసేవారు బాధ్యతాయుతంగా ఉంటూ ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని సూచించారు. ప్రేరేపిత ప్రజనము ప్రక్రియ ద్వారా దేశంలో మొట్టమొదట 1957 జూలై 10వ తేదీన చేపల బ్రీడింగ్ ప్రక్రియ విజయవంతంగా చేసిన డాక్టర్ హీరా లాల్ చౌదరి, డాక్టర్ కే హెచ్ ఆలీ కున్హి శాస్త్రవేత్తల కృషి మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మన కర్తవ్యం అన్నారు. నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డే సందర్భంగా ఈ రంగంలో విశిష్ట కృషి చేసిన ఆక్వా రైతు అప్పారావు, మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్స్ సత్యనారాయణ, గంగరాజు, చేపల మార్కెటింగ్ చేయు ఉల్లూరి కోటమ్మ మరియు లాంజ్ రెస్టారెంట్ అధిపతి వి.ఉమామహేశ్వరి ఈ సందర్భంలో సత్కరించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సహాయ సంచాలకులు షేక్ దిల్షాద్, రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ లెక్చరర్ దుర్గారావు, తేజ, కాలేజీ విద్యార్థులు, గ్రామ మత్స్య సహాయకులు మరియు మత్స్య సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ

– ప్రారంభించిన డిఎస్‌పి కె.లతాకుమారి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలోని స్థానిక రవాణా శాఖ కార్యాలయం వద్ద బుధవారం హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం ఆర్టీఓ ఎం.హరినాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం డిఎస్‌పి కె.లతాకుమారి పాల్గొని మాట్లాడుతూ ప్రతీఒక్క వాహనదారులు హెల్మెట్ ధరించి, ప్రాణాన్ని రక్షించుకోవాలని తెలిపారు. అలాగే హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఆర్టీఓ ఎం.హరనాథరెడ్డి వాహనదారులకు హెల్మెట్‌ధారణపై అవగాహన కల్పించారు. అనంతరం డిఎస్‌పి కె.లతాకుమారి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పెద్దాపురం పట్టణ పురవీధుల గుండా కొనసాగుతూ, హెల్మెట్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎస్సై వెలుగుల సురేష్, రవాణా శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్స్ డే

సామర్లకోట, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా సీఐటీయూ అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్స్ డే ను స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద సీఐటీయూ నిర్వహించింది. ధర్నా అనంతరం స్థానిక ఎమ్మార్వోకు వి నతిపత్రం అందించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ మండల కార్యదర్శి నరవ సురేష్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్స్ చేత బండెడు చాకిరీ చేయించే ప్రభుత్వాలు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని, వెంటనే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.దేశ ఆర్థిక వ్యవస్థలో నిర్మాణ రంగం కీలకమైందని, అటువంటి నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డులోని నిధులను దారి మళ్లించి సంక్షేమ పథకాలను గత ప్రభుత్వం ఆపేసిందని అన్నారు.వెంటనే సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు.అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి ఎస్తేరు రాణి, అంగన్వాడి కోశాధికారి నాగమణి మాట్లాడుతూ అంగన్వాదీలకు 26 వేలు కనీస వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమ్మె కాలంలో సాధించుకున్న హక్కులను అమలుచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల ఉపాధ్యక్షులు కరణం ప్రసాదరావు, అంగన్వాడీ నాయకులు ఫాతిమా, మహాలక్ష్మి, వాణి, చంద్రకళ, రాజేశ్వరి, శార్వాణి, రమణమ్మ, సుజాత ఆశా వర్కర్స్ సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో అంగన్వాడీలు డిమాండ్స్ డే

రాజవొమ్మంగి, మేజర్న్యూస్: మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో అంగన్వాడీలు డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఆల్ ఇండియా డిమాండ్స్ డే పురస్కరించుకొని బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు పి రామరాజు మాట్లాడుతూ,లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం 26 వేలు కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయాలని,ముఠా వర్కర్స్ కీ,లారీ,ఆటో డ్రైవర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బిల్డింగ్ కార్మికులకు రాష్ట్ర సంక్షేమ బోర్డు తిరిగి ప్రారంభించాలని, అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజన పథకం స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వింత పత్రాలను స్థానిక ఎంపీడీవో లోకుల యాదగిరేశ్వరావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, భవన నిర్మాణం, చేతివృత్తుల సమన్వయ కమిటీ మండల నాయకులు కె.వెంకటలక్ష్మి, చిన్ని కుమారి, అమ్మిరాజు, టి.శ్రీను, చిన్ని రాంబాబు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి నాయకులు దొరబాబును విమర్శించడం తగదు

అల్లవరం, మేజర్ న్యూస్ : ఎన్.డి.ఎ. కూటమి విజయానికి కృషి చేసిన డా.బి.ఆర్. అంబేద్కర్ కొనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు యాళ్ల దొరబాబుపై కొందరు చేసిన విమర్శలను బెండమూర్లంక గ్రామ స్థాయి కూటమి నాయకులు సమావేశంలో తీవ్రంగా ఖండించారు. మాజీ టీడీపీ బెండమూర్లంక గ్రామ కమిటీ అధ్యక్షులు గుర్రం నాగేశ్వరావు మాట్లాడుతూ బెండమూర్లంక గ్రామ అభివృద్ధికి నిత్యం కృషిచేస్తూన్న దొరబాబును విమర్శించడం తగదని అన్నారు. గ్రామంలో ఏ ఒకరో ఇద్దరో కూటమి విజయానికి కృషి చేయలేదని కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు దొరబాబు ఆధ్వర్యంలో కృషి చేశారని టీడీపీ సీనియర్ నాయకులు కుప్పాల సత్తిబాబు అన్నారు.

గ్రామంలో వాళ్ళ స్థాయి తగ్గిపోతుందనే అపోహ తోనే దొరబాబుపై విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకోవడానికేనని చేస్తున్నారని జనసేన సీనియర్ నాయకులు కుప్పాల లక్ష్మి రమణ అన్నారు. జిల్లాలో కూటమి అభ్యర్థుల విజయానికి, గ్రామ అభివృద్ధికి పాటుబడిన దొరబాబుపై విమర్శలు చేయడం హాస్యాస్యపదామని, దొరబాబును విమర్శించే స్థాయి కాదని, విమర్శించే ముందు నిరూపించాలని బీజేపీ గ్రామ కమిటి అధ్యక్షులు లింగం చిన్ని హెచ్చరించారు.

దొరబాబుపై విమర్శలు చేసి మీ స్థాయిని దిగజార్చుకోవద్దని బీజేపీ నాయకులు గుర్రం బాబ్జి హితవు పలికారు. ఈ సమావేశంలో యాళ్ల వెంకటేశ్వరరావు (అబ్బులు), యాళ్ల బుజ్జి, గిడుగు భాస్కరరావు, గుర్లింక కొండా, మేకల చంటి, నంద్యాల గణేష్, సిరిగినిడి ప్రసాద్, దేశినిడి ఉమా, కుప్పాల గణేష్, యర్రంశెట్టి సతీష్, కొల్లాటి నాగేంద్ర, అడబాల రాజా తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం వరం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : గర్భిణీలకు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం వరం అని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో వైద్యాధికారులు కె.ఎన్.శ్రీనివాస్, వి.గౌతమి ల ఆధ్వర్యంలో పిఎం ఎస్ఎంఏ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం గర్భణీలకు వరమని అన్నారు. పౌష్టికాహారం తీసుకోవటంవలన తల్లి, బిడ్డి సురక్షితంగా ఉంటారని, వైద్యులు సలహాలు, సూచనలు తప్పక పాటించాలని అన్నారు. పిహెచ్ సిలలో పేదలకు అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జనసైనికులు సమకూర్చిన పౌష్టికాహారం, మందుల కిట్టులను సుమారు 45 మంది గర్భణీలకు ఎమ్మెల్యే అందచేసారు. అలాగే ముక్కామల పిహెసిలో శ్రీ సత్యసాయి సేవాసమితి తరపున బచ్చునాగేశ్వరరావు, వాసవి క్లబ్ తరపున మల్లేశ్వరరావుల సహకారంతో 21 మంది గర్భిణీలకు పౌష్టికాహార కిట్టులను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి. దొమ్మేటి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు, జడ్పీటిసి బూడిద వరలక్ష్మి, తహశీల్దారు జె.విమలకుమారి, ఎం.పి.డి.వొ. జి.సరోవర్, నాయకులు గణపతి వీరరాఘవులు, శిరిగినేడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, మైపాల తాతాజి, కొర్లపాటి గోపి, సుంకర నాయుడు, వాసంశెట్టి కుమార్, మేడిది చిన్నా, కొప్పినీడి ఈశ్వరరావు, పత్తి దత్తుడు, సూదాబత్తుల రాము, కొర్లపాటి ఢిల్లీ, వైద్యాధికారిణిలు ఏ.ఇంద్రావతి, జి.వి.గీతాంజలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మోడరన్ విద్యార్థి అభిషేక్‌కి మూడు బంగారు పతకాలు



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : కొత్తపల్లి సత్యనారాయణ మెమోరియల్ తరపున తూర్పుగోదావరి బాడ్మింటన్ సెలక్షన్ కమ్ టోర్నమెంట్-2024 రాజమండ్రిలో జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న మోడరన్ విద్యా సంస్థలలో 10వ తరగతి చదువుతున్న బోను అభిషేక్ అద్భుత ప్రతిభతో మూడు గోల్డ్ మెడల్స్ సాధించి "శభాష్ అభిషేక్" అనిపిం చుకున్నాడు. అండర్-17లో సింగిల్ విన్నర్, అండర్-17డబుల్స్ విన్నర్, అలాగే అండర్-19లో కూడా డబుల్స్ విన్నర్‌గా నిలిచి క్రీడాభిమానుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు, హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం.చిట్టిబాబు అభిషేక్‌ని అభినందించారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత జి.వి.రావు మాట్లాడుతూ..విజేతకు మారుపేరుగా విజయానికి మరో పేరుగా దూసుకునివెళ్తున్న అభిషేక్ భవిష్యత్‌లో దేశం గర్వించే క్రీడాకారుడు అవుతాడని అన్నారు. అభిషేక్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, మోడరన్ విద్యాసంస్థల సహకారం తన విజయంలో కీలక భూమిక పోషిస్తున్నాయని అన్నాడు. ఈ కార్యక్రమంలో మోడరన్ విద్యా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

కాకినాడ పోర్ట్,పరిశ్రమల కాంట్రాక్ట్ వర్కర్ల సమస్యలను పరిష్కరించండి

– భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ డిమాండ్
– కాకినాడ పారిశ్రామిక ప్రాంతంలో నిరసన ప్రదర్శన అనంతరం ర్యాలీ, కలెక్టరేట్ వద్ద నిరసన

కాకినాడ, మేజర్ న్యూస్ : 30 సంవత్సరాలుగా కాకినాడ పోర్టు పరిశ్రమల్లో కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని నేటికీ కార్మిక చట్టాలు అమలుకు నోచుకోకపోవడంతో మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ తెలిపారు. జూలై 10వ తారీఖున పోర్టు పరిశ్రమలు స్వచ్ఛందంగా కాంట్రాక్ట్ కార్మికులు బందు నిర్వహించాలని పిలుపుని ఇచ్చిన నేపథ్యంలో పారిశ్రామికవాడలో నిరసన తెలియజేస్తూ ర్యాలీగా కలెక్టర్ ఆఫీస్ వద్దకు చేరుకుని కాకినాడ కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేశారు. కనీస వేతనం 20వేల రూపాయల అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ లాంటి కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, స్థానికులకు ఉపాధి అవకాశం కల్పించి వలసలు నరికట్టాలని, ఎన్ఎఫ్ఎల్ పరిశ్రమను తెరిపించి కార్మికులను ఆదుకోవాలని, వివిధ డిమాండ్ల సాధనకు నిరసన తెలియజేసి అనంతరం కాకినాడ డిఆర్‌వో కి వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్‌సిపిఐ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి ఎం.నాగమణి, కమిటీ సభ్యులు శివకోటి రాజు, వి.మంగ, వివిధ యూనియన్ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

మందపల్లి శ్రీనివాసరావుకు జిల్లా కలెక్టర్ అభినందన

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం పెదగంట్యాడలో గత నెల 8వ తేదీ నుంచి 9వ తేది వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో డేట్ లిఫ్ట్ ఛాంపియన్ షిప్ లో 195 కేజీల విభాగంలో ఏపీఎస్ఆర్టీసీ కాకినాడ డిపో డ్రైవర్ గా పనిచేస్తున్న మందపల్లి శ్రీనివాసరావు ప్రథమ స్థానంలో నిలవడంతో గోల్డ్ మెడల్, ప్రశంస పత్రాన్ని పొందుకున్నారు. అదేవిధంగా పవర్ లిఫ్టింగ్ బ్యాక్ స్క్వాడ్‌లో 180 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించారు. ఈ నేపథ్యంలో ఆయన బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా మందపల్లి శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కర్మాగారాల తనిఖీ

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రమాదకర కర్మాగారాలను తనిఖీ చేయటము జరిగిందని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం వాకలపూడి ఏరియాలో గల 1, మహతి స్టోరేజ్ టెర్మినల్, ఫోర్ట్ రోడ్డు, 2, ఐఎంసి లిమిటెడ్ వాకలపూడి లోని ప్రమాదకర కర్మాగారాలను తనిఖీ చేయటము జరిగిందని, ప్రమాదకర పదార్థాల నిలువ చేస్తున్న ట్యాంకు లను పరిశీలించి, సెన్సర్స్ ఏర్పాటు గురించి, ఆపరేషన్ పద్ధతులు గురించి, మంటలు ఆర్పేందుకు ఫోం వ్యవస్థ గురించి సూచనలు ఇవ్వటము జరిగిందని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మురళీకృష్ణ, ఇతర సిబ్బంది, ఫ్యాక్టరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పవన్ ఇలాకాలో గుడి లొల్లి

- ఇంకా తేలని అపర్ణాదేవి గుడి పంపకం
- గుడి పంపకాలపై భక్తుల ఆగ్రహం
- దేవాదాయశాఖ స్వాధీనం చేసుకోవాలని డిమాండ్

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీతో పనిచేస్తున్నారు. పార్టీ క్యాడర్ ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి ఆయన నయా పైసా జీతం తీసుకోనాని ప్రకటించారు. ఎవరైనా పార్టీ కార్యకర్తలు ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరికలు కూడా జారీచేసారు. అయినప్పటికీ ఆ ఆలయ విషయంలో టిడిపి, జనసేన ఘర్షణ పడుతూనే ఉంది. ఈ ఘర్షణ జరగడం ఇది రెండోసారి. అత్యంత మహిమాన్వితమైన అమ్మవారి గుడికి తాళాలు వేసేయడం, తాళాలు తీసుకువెళ్లిపోవడంపై భక్తులు మండిపడుతున్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో అపర్ణ దేవి అమ్మవారి ఆలయం ఉంది. ఈ ఆలయం ప్రైవేట్ ఆలయం .అమ్మవారు ఇక్కడ స్వయంభుగా వెలిసారు. అమ్మ శివుని కోసం ఒంటి కాలు పై నిలబడి తపస్సు చేస్తున్న భంగిమలోనే అమ్మవారు ఇక్కడ వెలిసారు. శ్రీ అపర్ణ సమేత నాగేశ్వర స్వామిఆలయం అంటే దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచింది. దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు .ఇది శివ పంచాయతన ఆలయం. అంటే ఆలయానికి నాలుగు పక్కల ఆలయాలు ఉంటాయి. అంతటి పవిత్రత ఈ ఆలయానికి ఉంది. సువిశాల ప్రాంగణంలో గొప్ప ఉప ఆలయాలతో చక్కటి కోనేరుతో కొలువుదీరి చూడగానే ఆధ్యాత్మికత ఉట్టిపడుతుంది. ఒక్క తిరుపతి మినహా ఇతర రాష్ట్రాలలో ఎక్కడ లేని లక్ష్మీ హయగ్రీవ స్వామి ఆలయం కూడా ఇక్కడే ఉంది. సుబ్రహ్మణ్య స్వామివారిషష్టిఇక్కడ చూస్తే జన్మ తరించిపోతుంది. అర్చకులు ఈ ఆలయాన్ని అంత అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. గతంలో వైసిపి నాయకులు ఇక్కడ పెత్తనం చేసేవారు. కానీ అర్చకులు పూర్తిగా ఆలయ అభివృద్ధిపైనే దృష్టి పెట్టి యంత్ర తంత్ర మంత్ర విధానాలతో నిత్య దీప దూప నైవేద్యాలతో ఆలయాన్ని నిర్వహిస్తారు. కేవలం అర్చకుల వల్లే ఈ ఆలయం ఇంత అభివృద్ధి చెందింది అని భక్తులు చెబుతారు. నిజంగా ఇక్కడ పూజా విధానం చూసి ప్రతి ఒక్కరు తరించిపోతారు మళ్ళీ మళ్ళీ అమ్మను దర్శించుకోవాలని కోరుకుంటారు. అలాంటి ఆలయాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నారు. దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. అపర్ణాదేవి ఆశీస్సులు ఉంటే అన్ని ఉన్నట్లేనాని నమ్ముతారు. అందుకే ఈ ఆలయానికి ఇంతటి విశిష్టత. ఇలాంటి ఆలయంలో వైసిపి దిగిపోవడంతో టిడిపి జనసేన నాయకులు పెత్తనం కోసం కొట్టుకుంటున్నారు. గతంలో పెద్ద ఘర్షణ జరిగింది. దీనిని స్థానిక నాయకులు పరిష్కరించుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. అయినా మార్పు లేదు. బుధవారం మరోసారి వివాదానికి దిగారు. ఆలయంలో పెత్తనం కోసం బుధవారం అపర్ణాదేవి గుడి బయట టెంట్ వేసి టిడిపి నాయకులు నిరసనకు దిగారు. జనసేన టిడిపి నాయకులు మధ్య ఆలయం కోసం ఆదిపత్య పోరు మళ్లీ మొదలైంది. పొత్తు ధర్మం పాటించాలి అంటూ టిడిపి నాయకులు ఆందోళనకి దిగారు. వైసిపి నాయకులతో రహస్య సంబంధాలు కలుపుకొని గుడికి తాళాలు వేసి పట్టుకుపోయారని ధర్నాకు దిగారు. పోలీసులు జనసేనకు మద్దతు ఇస్తున్నారంటూ ఆందోళన నిర్వహిస్తున్నారు. జనసేన లో ఉండి వైసీపీతో సంబంధాలు ఏర్పరచుకున్నవారిని కూడా పవన్ కళ్యాణ్ సస్పెండ్ చేయాలని టీడీపీ

నేతలు డిమాండ్ చేస్తూ ఘర్షణకు దిగడంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పిఠాపురంలో టిడిపి ఇన్చార్జి వర్మ ఉన్నా, ఆయనకు కూడా తెలపకపోవడం దారుణమని ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఏర్పడిన ధర్మకర్తల మండలి గుడి అయిన ఖర్చులు, ఎటువంటి వివరాలు తెలుపకుండా తాళాలు అందజేయడంలో అంతరార్థం ఏముందని నిలదీశారు. అత్యంత మహిమాన్వితురాలు అయిన అపర్ణ దేవి ఆలయం పెత్తనం కోసం కొట్టుకోవడం, ధర్నాలు చేయడం, తాళాలు వేయడంపై భక్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎవరికీ తోచిన సాయం వారు చేసి ఆలయాన్ని అభివృద్ధి చేయండి. మరింత ప్రాచుర్యంలోకి తీసుకురండి. ఆలయానికి వెళ్లే రోడ్డు బాగోలేదు. పెత్తనం అడుగుతున్న వారు రోడ్డు వేయించండి అంటూ భక్తులు సూచిస్తున్నారు. కేవలం అమ్మవారి ఆలయనికున్న ఆశలపై కన్నేసి ఈ వివాదం జరుగుతోందని ఆరోపణలు వస్తున్నాయి. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకుని ఈ ఆలయాన్ని దేవాదాయశాఖకు అప్పగించి మరింత అభివృద్ధి పరచాలని భక్తులు కోరుతున్నారు. పిఠాపురంలోని అన్ని ఆలయాలను టెంపుల్ సర్క్యూట్ గా అభివృద్ధి చేసేందుకు పవన్ కళ్యాణ్ నిర్ణయించుకున్నారు. ఈ మేరకు జిల్లాలోని ఆలయాలవివరాలు కూడా సేకరిస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో అపర్ణ దేవి ఆలయ పెత్తనం కోసం వర్గాలుగా విడిపోయి కొట్టుకోవడంపై ధార్మిక సంఘాలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

జాతీయ మత్స్య కృషివలుల దినోత్సవం

అమలాపురం, మేజర్ న్యూస్ : జాతీయ మత్స్య కృషివలుల దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురంలో అల్లూరి ఏజెన్సీకి సంబంధించిన మీటింగ్ హాల్ నందు జాతీయ మత్య కృషివలుల దినోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమమునకు రాష్ట్ర ఆక్వా ఫార్మర్స్ అసోసియేషన్ సెక్రటరీ వెంకట ఆనందం, రాష్ట్ర ఆక్వా ఫార్మర్ అసోసియేషన్ సలహాదారులు మరియు జిల్లా ఆక్వా ఫార్మర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చవటపల్లి నాగభూషణం, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు రాజోలు ఎల్.బి.ఎస్.వర్ధన్, కోనసీమ వివిధ మండలాల నుండి ఆక్వా రైతులు, మత్స్యక అభివృద్ధి అధికారి గోపాలకృష్ణ, హేమనంద్, అశ్విని సత్య మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోని భాగంగా ముందుగా డాక్టర్ హీరోలాల్ చౌదరి చిత్రపటానికి పూలమాలను అర్పించి వారిని స్మరించుకొనుట జరిగింది. ప్రేరేపిత ప్రజననంపై వారు చేసిన సేవల వలనే ప్రస్తుతం ఆక్వాసాగు ఇంత విస్తృతంగా అభివృద్ధి చెందిందని పెద్దలు తెలియజేసి నారు. ప్రేరేపిత ప్రజననం ద్వారా చేప పిల్లల ఉత్పత్తి చేయు సాంకేతికతను రూపొందించిన డాక్టర్ హిరాలల్ చౌదరి సేవలకు ప్రతి సంవత్సరం జూలై 10వ తేదీన జాతీయ మత్స్య కృషివలుల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని పెద్దలు తెలియజేసినారు.

జనసేన పార్టీ మండల సమావేశం

అమలాపురం, మేజర్ న్యూస్ : అమలాపురం నియోజకవర్గం రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు ఆధ్వర్యంలో మండల సమావేశం బుధవారం జరిగింది. 22 గ్రామాల నుంచి జనసేన ప్రతినిధులు, నాయకులు, జనసైనికులు, వీర మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసారు ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం అలాగే భవిష్యత్ కార్యచరణ కోసం పలు ప్రతిపాదనలు, తీర్మానలు చేసారు. ప్రతీ గ్రామంలో జనసేన పార్టీ స్తూపాన్ని ఆవిష్కరించటం, నామినేట్ పదవుల విషయంలో కావచ్చు, స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కావచ్చు మండల పరిధిలో సభ్యులందరూ ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లేలా నిర్ణయం, అమలాపురం నియోజకవర్గం ఇంచార్జిని త్వరలో నియమించేలా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొనివెళ్ళుటకు పలువురు నాయకులు తీర్మానించారు.

కూటమి ప్రభుత్వంలో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వంలో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో %=వీజ% పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మిస్తున్న మాత శిశు నూతన భవన నిర్మాణంతో పాటు పలు విభాగాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న మాతా శిశు విభాగం త్వరలోనే అందుబాటులో రానున్నదని, రామ్ కానా కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీనారాయణ పరిరక్షణలో బిల్డింగ్ పనులు చేయడం జరుగుతుందనని, రంగరాయ మెడికల్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ రంగరాయ మెడికల్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ నార్త్ అమెరికా సహకారంతో రూ.30 కోట్లుతో బిల్డింగ్ నిర్మాణానికి చేపట్టడం జరుగుతుందని, గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఈ బిల్డింగ్ నిర్మాణాన్ని చేపట్టలేకపోయారన్నారు. 1150 పడగల ఆసుపత్రి అందుబాటులో ఉన్నప్పటికీ రోగులకు పడకలో సరిపోవడం లేదని, నూతన బిల్డింగ్ అందుబాటులోకి వస్తే 500 పడకలు గర్భిణీ చిన్నారులకు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ వెంకటరావు, డాక్టర్ లావణ్య కుమారి, రామ్ కానా... రాంకోస సభ్యులు డాక్టర్ చిట్లకిరణ్ కుమార్, డాక్టర్ తేజో కృష్ణ, డా. అరుణ ఆదిత్య, డా ఆనంద్, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, మల్లిపూడి వీరు, నల్లూరి శ్రీనివాస్, సంగిశెట్టి అశోక్, మల్లాడి గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

కోనోకార్పస్ చెట్లు! ఏడాకులచెట్లు!!

- రెండూ అత్యంత హానికరమే
- వీటిని పూర్తిగా తొలగించి వేప మొక్కలు నాటించాలి - పౌరసంక్షేమ సంఘం

కాకినాడ, మేజర్ న్యూస్ : కోనోకార్పస్ చెట్టు (కాంబ్రేటేసి జాతికి చెందిన) విష వృక్షం కాగా ఏడాకుల చెట్టు (ఆల్స్టోనియా స్కాలరీస్ జాతికి చెందిన) సతత హరిత వృక్షమని వీటిలో కోనో కార్పస్ ను విషవృక్షంగా ఏడాకుల చెట్టును డెవిల్ ట్రీగా గుర్తించి ప్రపంచ దేశాల్లో పలు రాష్ట్రాల్లో తొలగిస్తున్నారు. వీటిలో కాకినాడ నగరం నందు 35వేల కోనో కార్పస్ చెట్లు, 150 ఏడాకుల చెట్లు వున్నందున వాటిని తొలగిం చాలని పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర పర్యావరణశాఖా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు గత జూన్15న లేఖ వ్రాసింది. ఇటీవల కలెక్టరేట్ సమీక్షలో కోనో కార్పస్ తొలగించాలని మంత్రి ఆదేశాలివ్వగా కార్పోరేషన్ అధికారులు కోనో కార్పస్ పేరిట ఏడాకుల చెట్లు తొలగింపుకు మాత్రమే దృష్టి సారిస్తున్నారని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. గతంలో కలెక్టర్ గ్రీవెన్స్‌కు పిర్యాదు చేసిన లేఖపై వీటివలన హాని లేదని కార్పోరేషన్ అధికారులు గత ఏడాది ఆగస్టు 16న తప్పుడు సమాచారం ఇచ్చి పరిష్కరించినట్టుగా పేర్కొన్నారని ఇప్పుడు అదే రీతిగా చిత్తశుద్ధి నిర్వహణ లేకుండా చేస్తున్నారన్నారు. కోనో కార్పస్ మొక్కలను స్మార్ట్ సిటీ ప్రారంభం 2017లో కౌన్సిల్ ఎన్నికలు జరగక ముందు రూ.5 కోట్ల రూపాయలు వెచ్చించి 5వేల మొక్కలు నాటగా 35 వేల మొక్కలు ఏడేళ్ల కాలంగా వృక్షాలుగా తయారయ్యి నగర వ్యాప్తంగా అన్ని వీధులు ప్రధాన రహదారులు పార్కులు పాఠశాలలు ఆసుపత్రులు ప్రభుత్వ కార్యాలయాలు మున్నగు చోట విరివిగా పెరిగాయన్నారు. ఈ చెట్ల మీద ఏ పక్షులు వాలవని పక్షి గుడ్లు పెట్టేందుకు గూళ్లు కూడా కట్టవని వీటి ఆకులను ఆవులు గేదెలు మేకలు తినవని, వీటి వేర్లు భూగర్భ జలాలను మట్టిపొరల్లోకి వెళ్లనీయకుండా అడ్డగించి హరిస్తాయని, వీటి పుప్పొడి గాలిలోకి కలిసి శ్వాస ద్వారా ఊపిరితిత్తులకు చేరి తీవ్రమైన ఆస్మా కంటి జబ్బులు చర్మ వ్యాధు లు దద్దుర్లు కలిగిస్తాయని, ఆక్సిజన్ పీల్చుకుని కార్బన్ డై ఆక్సైడ్ విడుదల చేసే ఈ చెట్లు పర్యావరణానికి ప్రజారోగ్యానికి జీవ వైవిధ్యానికి భూగర్భ జలాలకు అత్యంత హని చేసే చెట్లన్నారు. పదేళ్ల కాలంలో వృక్షాలుగా పెరిగే మొక్క మూడేళ్లకే పెరిగే అవకాశం వున్నందున పశువులు తినే అవకాశం లేనందున ప్లాస్టిక్ మెష్‌లు వేసి ప్రజలకు ఉపయోగం లేని గ్రీనరీని ఆనాడు పెంచారన్నారు. ఏడాకుల చెట్లు ప్రధానంగా పార్కులలో ఎక్కువగా ఉన్నాయన్నారు. శీతాకాలంలో ఏడాకుల చెట్లున్న చోట భయం కరమైన దుర్వాసన వంద మీటర్ల పరిధిలోకి వ్యాపిస్తుందని వీటి పుప్పొడి వలన అనారోగ్యం కలుగుతుందని గర్భిణీలు గర్భస్రావానికి గురయ్యే దుస్థితి వుందన్నారు. సీనియర్ సిటిజన్స్ అనారోగ్యాలకు గురవుతారన్నారు. కోనో కార్పస్ మరియు ఏడాకుల చెట్లు వలన రోగనిరోధక శక్తి తగ్గినవారు కరోనా పేషంట్స్ తరహాగా మరింత జబ్బు పడే దుస్థితి వుందన్నారు. పర్యావరణవేత్తల ఉద్యానవనశాఖ అటవీశాఖ వైద్యశాఖ రిపోర్టులు సేకరించి ప్రపంచ దేశాలు ప్రకటించిన హెచ్చరికలు దేశంలో పలు రాష్ట్రాలు వీటి తొలగిం పుకు చేపట్టిన నిర్వహణ అనుసరించి విషపూరిత (కోనో కార్పస్), డెవిల్ ట్రీస్ (ఏడాకుల చెట్లు) తొలగించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు కోరారు. తొలగించిన ప్రదేశాల్లో రాష్ట్ర వృక్షమైన వేప మొక్కలు నాటించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని పేద ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న మీరంతా మంచి అభివృద్ధిలోకి రావడం ద్వారా మీ తల్లిదండ్రులతో పాటు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు విద్యార్థినీవిద్యార్థులను కోరారు. పి.ఆర్. ప్రభుత్వ వృత్తి విద్యా మరియు పి.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కళాశాలలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ మరియు బ్యాగుల కార్యక్రమంలో కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) చేతుల మీదుగా కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ప్రిన్సిపాల్ మావూరి తిరుపతి రెడ్డి, డాక్టర్ జ్యోతుల రాంబాబు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొండబాబు మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతోపాటు సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు అన్న క్యాంటీన్ పున ప్రారంభించడం వల్ల చాలా ఉపయోగపడుతుందని ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని పేద ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న మీరంతా మంచి అభివృద్ధిలోకి రావడం ద్వారా మీ తల్లిదండ్రులతో పాటు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అంతేకాకుండా కళాశాలకు ఏ విధమైన సహాయ సహకారాలు కావలసి వచ్చిన తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరంతా భావి భారత పౌరులను ఎటువంటి దురాలవాట్లకు లోను కావద్దని ఇతవు పలికారు. వృత్తివిద్యా కళాశాలలో తరగతుల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా స్వచ్ఛభారత్ లో భాగంగా కళాశాలలో మొక్కలు నాటి విద్యార్థులతో వారి సమస్యలను స్వయంగా తెలుసుకొని బాగా చదివిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా తన సొంత ఖర్చులతో కళాశాలలో గోడ మరమ్మతులు, గేటు నిర్మాణం మరియు ఆడిటోరియం నిర్మించిన మా ఊరి తిరుపతిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లు పిల్లి వి.శివప్రసాద్, కే.నిరంజన్ కుమార్ మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రులు సుభాష్, కొల్లు రవీంద్ర, గొట్టిపాటిలను కలిసిన "పిల్లి" దంపతులు

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, వైద్య బీమా సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, బీసీ వెల్ఫర్, ఎక్సైజ్, గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ లను విజయవాడలోని వారి కార్యాలయల్లో కాకినాడ రూరల్ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు సుభాష్, కొల్లు రవీంద్ర, రవి కుమార్ లు.. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో కూటమి జనసేన పార్టీ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలుపొందడంలో "పిల్లి" దంపతులు కృషి అమోఘమైనదని కొనియాడారు. మంత్రులను కలిసిన వారిలో క్లస్టర్ 2 ఇంచార్జి తాతపూడి రామకృష్ణ, టీడీపి పెరిక సాధికార సమితి జిల్లా కన్వీనర్ కొమిరిశెట్టి నరసింగరావు తదితరులు ఉన్నారు.

గెజిటెడ్ అధికారులకు ఏపీఎన్జీజీవో అసోసియేషన్ మెంబర్‌షిప్

- అసోసియేషన్‌లోనికి ఆహ్వానించిన జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు

కాకినాడ,మేజర్‌న్యూస్: కాకినాడపట్టణంలోని జిల్లా కార్యాలయాలలో ఉన్న గెజిటెడ్ అధికారులను జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల చేతుల మీదుగా మెంబర్‌షిప్‌ఇచ్చి, ఏపీఎన్జీజీవో ఆసోసియేషన్‌లోనికి ఆహ్వానించడమైనది. మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని గెజిటెడ్ ఉద్యోగులు అందరూ మెంబర్‌షిప్ తీసుకొనవలసినదిగా కొరియున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా

ఏపీఎన్జీజీవో ఆసోసియేషన్ అధ్యక్షులు మరియు జెఎసి చైర్మన్ గుద్దటి రామ్‌మోహన్‌రావు, కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ, జిల్లా సహా అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, సరెళ్ల చంద్రరావు, మరియు కాకినాడ సిటీ యూనిట్ నుండి అధ్యక్ష-కార్యదర్శులు అరదాడి సత్తిరాజు, వై.రామకృష్ణ, ట్రెజరర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.